తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
# జనంసాక్షి
www.janamsakshi.org
వరంగల్ - ఆదిలాబాద్
హన్మకొండ | జనగాం | ములుగు నిర్మల్ | మంచిర్యాల
ప్రొ॥ జయశంకర్ భూపాలపల్లి కొమురం భీం అసిఫాబాద్
మహబూబాబాద్
మంగళవారం
26 ఆగస్టు 2025
పేజీలు : 08



# మట్టి ప్రతిమలనే పూజిద్దాం!

## ప్లాస్టర్ ఆఫ్ పారిస్ విగ్రహాలతో పర్యావరణానికి పెను ప్రమాదం





- విష రసాయనాలతో నీటి కాలుష్యం
- జలచల జీవులు మృతి చెందే అవకాశం
- మానవాళి మనుగడకు పొంచి ఉన్న ముప్పు
- మట్టి వినాయక విగ్రహాల వాడకమే మేలు
- పర్యావరణ పరిరక్షణ దిశగా అడుగులు...
- 27నుండి వినాయక చవితి వేడుకలు...

**చెన్నారావుపేట, ఆగస్టు 25 (జనం సాక్షి):** ప్లాస్టర్ ఆఫ్ పారిస్.. ఇది పర్యావరణానికి అత్యంత ప్రమాదకరం. కాని హానికరమైన రసాయనిక రంగులతో భారీ వినాయక విగ్రహాలు తయారవుతున్నవి. వీటిని నిమజ్జనం చేసినప్పుడు నీటి వనరులు కలుషితమై ప్రాణకోటికి ప్రమాదం ఏర్పడే అవకాశం ఎక్కువగా ఉంది. అలాగే జలచరాలు, పశుపక్షాదులు, మనుషుల మనుగడకు మెప్పు వాటిల్లే ప్రమాదం ఉంది. దీని పై ప్రతి ఒక్కరం ఆలోచించాల్సిన అవసరం ఎంతైనా ఉంది. సర్వ విఘ్నాలు తొలగించే వినాయకుడిని మొక్కుతూ ఆ దేవుడి వల్లే హాని జరుగుతుందనే అపవాదును తొలగిద్దాం. అందుకే మట్టి గణపతులను ప్రతిష్టించడానికి ప్రతి ఒక్కరం కృషి చేద్దాం. అలాగే పర్యావరణాన్ని పరిరక్షించుకుందాం. వినాయక చవితి సందర్భంగా ఊరూరా.. వాడవాడలా... ప్రతిష్టించేందుకు గణేష్ విగ్రహాలను వ్యాపారులు సిద్ధం చేశారు. నగరాలు, పట్టణాలలో వినాయక విగ్రహాలను తయారుచేసి అమ్మకాలకు రెడీగా ఉంచారు. అయితే విగ్రహాలను ప్రమాదకర రసాయనాలు, రంగులతో కూడిన ప్లాస్టర్ ఆఫ్ పారిస్ తో తయారు చేశారు. ఇలాంటి విగ్రహాలను ప్రతిష్టించడం.. తర్వాత వాటిని నీటిలో నిమజ్జనం చేయడం వల్ల మానవాళికి, జలచరుల మనుగడతో పాటు ప్రకృతికి ప్రమాదం పొంచి ఉందని పర్యావరణవేత్తలు హెచ్చరిస్తున్నారు.

### ప్రమాదకర రసాయనాల వినియోగం...

ప్లాస్టర్ ఆఫ్ పారిస్ తో తయారుచేసిన విగ్రహాల్లో జిప్సం, సల్ఫర్, ఫాస్పరస్, మెగ్నీషియం వంటి వాటిని ఎక్కువగా ఉపయోగిస్తున్నారు. అవి అంత సులువుగా నీటిలో కరగక పోగా భూమిలోకి ఇంకకుండా అడ్డుపడతాయని పర్యావరణ నిపుణులు మిగతా 11లో..



# నిరంతర కృషి వల్లే జిల్లాకు గౌరవం

- జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ..



**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, (జనంసాక్షి):** నిరంతర కృషి, కేటాయించిన లక్ష్య సాధనకు కృషి చేయడం వల్లే జిల్లాకు గౌరవం లభించినట్లు జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు. సోమవారం ఐడిఓసి కార్యాలయంలో వెనుకబడిన జిల్లాల ప్రగతికి నీతి ఆయోగ్ ప్రకటించిన యాస్పిరేషన్ బ్లాకు సంపూర్ణత అభియాన్ కార్యక్రమంలో జయశంకర్ జిల్లా రాష్ట్ర స్థాయిలో సిల్వర్, బ్రాన్జ్ మెడల్స్ సాధించిన సందర్భంగా అధికారులకు, సిబ్బందికి అవార్డుల ప్రదానం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ అభివృద్ధి సూచికలన్నింటినీ సమర్థంగా సాధిస్తూ రాష్ట్ర స్థాయిలో ప్రశంసలు అందుకున్నామని, ఇదే కృషి కొనసాగిస్తే బంగారు పథకం వస్తుందని తెలిపారు. ఈ సందర్భంగా క్షేత్ర స్థాయిలో పని చేసిన సిబ్బందిని, అధికారులను అభినందించారు. మన జిల్లా యాస్పిరేషన్ నుండి ఇన్స్పిరేషన్ జిల్లా కావాలని ఆయన తెలిపారు. నీతి అయోగ్ ఆకాంక్షిత జిల్లాల అభివృద్ధిలో భాగంగా విద్య, ఆరోగ్యం, వైద్యం, వ్యవసాయం, మౌలిక వసతులు, సామాజిక సంక్షేమం వంటి ఆరు ముఖ్య సూచికలపై 100 శాతం అభివృద్ధే లక్ష్యంగా సంపూర్ణత అభియాన్ కార్యక్రమం చేపట్టబడిందని తెలిపారు. ఈ జిల్లా ఆరు సూచికలలో మూడు సూచికలపై నూరు శాతం సంపూర్ణత సాధించి రాష్ట్రవ్యాప్తంగా గుర్తింపు పొందినట్లు తెలిపారు. పలిమెల, మహాముత్తారం మండల బ్లాక్ స్థాయిలో ఐదు సూచికలను విజయవంతంగా పూర్తి చేసి ఆకాంక్షిత బ్లాకులలో అగ్రస్థానంలో నిలిచిందని అన్నారు. నీతి ఆయోగ్ బృందాలు చేసిన సమీకరణాల ఆధారంగా రాష్ట్ర స్థాయిలో మన జిల్లాను అవార్డు కోసం ఎంపిక చేయడం జరిగిందన్నారు. ఈ అవార్డు రావడం జిల్లాలోని అధికార యంత్రాంగం, మండల అధికారులు, గ్రామస్థాయి సిబ్బంది, ప్రజల చొరవకు గుర్తింపు అన్నారు. ప్రతి గ్రామం అభివృద్ధి చెందాలన్న సంకల్పంతో అన్ని శాఖల అధికారులు, సిబ్బంది సమన్వయంతో పని చేశారని, ప్రతి సూచికపై కట్టుదిట్టమైన కార్యాచరణ ప్రణాళికతో ముందుకెళ్లడం వల్లే ఈ విజయం సాధ్యమైందని తెలిపారు. అవార్డు మనకు మరింత బాధ్యతను పెంచిందన్నారు. అభివృద్ధిలో స్థిరత్వం ఉండాలంటే ప్రజల భాగస్వామ్యం ఎంతో కీలకమని, ఆ దిశగా ముందుగానే ప్రణాళికలు రూపొందించి, సమర్థవంతంగా అమలు చేస్తే మరింత ప్రగతి సాధించవచ్చన్నారు. భవిష్యత్తులో జిల్లా అన్ని రంగాల్లో ఆదర్శంగా మిగతా 11లో..

# ఐదు నెలలుగా అందని కమీషన్

- రేషన్ డీలర్ల జీవితాలు అగమ్యగోచరం



**సారంగాపూర్,ఆగస్టు25(జనం సాక్షి) :** రేషన్ డీలర్లు అనేక సమస్యలతో కొట్టు మిట్టాడుతున్నారు. సారంగాపూర్ మండలంలోని 32 గ్రామాల డీలర్లు సోమవారం మండల తాసిల్దార్ శ్రీదేవి మేడంకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా డీలర్ల సంఘం అధ్యక్షులు నారాయణరెడ్డి మాట్లాడుతూ పాలకులకు ఏళ్ల తరబడి మొర పెట్టుకుంటున్నా మోక్షం లభించడం లేదు. నెల రోజులు శ్రమ పడితే చివరకు మిగిలేది రిక్త హస్తాలేనన్న అభిప్రాయాలు ఉన్నాయి. తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డాక సమస్యలు తీరుతాయని గంపెడు ఆశలు పెట్టుకున్న డీలర్లకు నిరాశే ఎదురైంది. పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో డిమాండ్‌లు తీరుస్తామనే హామీలు డీలర్లను ఊరిస్తూ వచ్చాయి. ఏ ఒక్క సమ స్యా తీరలేదు. ఎన్నికల హామీల్లో భాగంగా కాంగ్రెస్ డీలర్లకు హామీలు గుప్పించింది. రేషన్ డీలర్లకు గౌరవ వే తనం కల్పిస్తామని మాటిచ్చింది. ఏడాది గడిచినా అది కార్యరూపం దాల్చలేదు. ఇలా ఎన్నో సమస్యలను పాల కులకు ఎప్పటికప్పుడు విన్నవిస్తున్నా, కనీసం చర్చలు కూడా జరపడం లేదనే ఆవేదన డీలర్లను వేధిస్తోంది. ప్రజాపాలనలో తమ కష్టాలు తీరుతాయనే నమ్మకం డీలర్లలో సన్నగిల్లుతోంది.

### గౌరవ వేతనం కోసం ఆందోళన

రేషన్ డీలర్ల ముందు ఉన్న ప్రధాన సమస్య గౌరవ వేతనం. నెలకు రూ. 30 వేల గౌరవ వేతనాన్ని ఇవ్వా లని డీల్లరు దశాబ్దకాలానికి పైగా పోరాడుతున్నారు. కే రళ, తమిళనాడు రాష్ట్రాల్లో గౌరవ వేతనం కల్పిస్తు న్నందున తెలంగాణలోనూ గౌరవ వేతనం ఇవ్వాలని పట్టు బడుతున్నారు. ఈ డిమాండ్‌పై గత ప్రభుత్వం డీలర్లకు న్యాయం చేస్తామని ప్రకటించింది. కానీ పదే ళ్లలో ఈ అంశం పై బీఆర్ఎస్ ప్రభుత్వం పెదవి వి ప్పలేదు. ఇదిలా ఉండగా 2023లో జరిగిన ఎన్నికల స మయంలో కాంగ్రెస్ ప్రభుత్వం డీలర్లకు గౌరవ వేతనం హామీ ఇచ్చినట్లు డీలర్లు చెబుతున్నారు. రూ. 5 వేల గౌరవ వేతనం కల్పిస్తామనే హామీని ఎన్నికల మేనిఫెస్టోలో కూడా పొందు పరిచినట్లు అంటున్నారు. అయితే సం వత్సరం గడిచినా కాంగ్రెస్ ప్రభుత్వం స్పందించడం లేదంటూ ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వం వెం టనే స్పందించి గౌరవ వేతనం ఇవ్వాలని విన్నవిస్తు న్నారు. ఈ విషయమై రెండు నెలల క్రితం హైదరా బాద్‌లో రేషన్ డీలర్ల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో భారీ బహిరంగ సభ ఏర్పాటు చేసి, తమ డిమాండ్లను ప్రభుత్వం ముందు ఉంచారు. ఈ కార్యక్రమంలో సారంగపూర్ మండల అన్ని గ్రామాల డీలర్లు పాల్గొన్నారు.

## ఓట్ చోరీ ఉద్యమానికి మద్దతు ఇవ్వాలి

- ఆదివాసి జిల్లా చైర్మన్ గోవింద్



**ఖానాపూర్ ఆగస్టు 25 (జనంసాక్షి):** కాంగ్రెస్ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ చేస్తున్న ఓట్ చోరీ ఉద్యమానికి అన్ని వర్గాల ప్రజలు మద్దతుగా నిలవాలని ఆదివాసి కాంగ్రెస్ పార్టీ నిర్మల్ జిల్లా అధ్యక్షుడు బాణావత్ గోవింద్ నాయక్ సోమవారం ఒక ప్రకటనలో పిలుపునిచ్చారు. రాజ్యాంగం ద్వారా దేశ ప్రజలకు సమకూరిన ఓటు హక్కును బిజెపి పాలకులు కాలరాస్తున్నారని ఆయన ఆరోపించారు. బిజెపి పాలకులు పాల్పడుతున్న ఓట్ చోరీ వ్యవహా రాన్ని క్షేత్ర స్థాయిలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రజల వద్దకు తీసుకెళ్లాలని ఆయన కోరారు.

## విద్యుత్ సరఫరాలో అంతరాయం

**ఖానాపూర్ ఆగస్టు 25 (జనంసాక్షి):** నెలవారి మరమ్మత్తులలో భాగంగా ఖానాపూర్, సుర్జాపూర్ సబ్ స్టేషన్‌ల పరిధిలో మంగళవారం ఉదయము 9 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడనున్నట్లు విద్యుత్ శాఖ ఏఈ రామ్ సింగ్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. సబ్ స్టేషన్ ల పరిధిలోకి వచ్చే గ్రామాల ప్రజలు, వినియోగదారులు తమతో సహకరించాలని పేర్కొన్నారు. త్రీఫేస్ విద్యుత్ సరఫరాలో కలిగిన మూడు గంటలపాటు అంతరాయాన్ని రాత్రి సమయంలో సరఫరా ఇచ్చి పూరిస్తామని ఆయన పేర్కొన్నారు.

## తహాసిల్దార్‌కి వినతి పత్రం అందజేసిన రేషన్ డీలర్లు

- పెండింగ్లో ఉన్న బిల్లును వెంటనే చెల్లించాలి
- కే. రాజేశ్వర్..



**కడెం ఆగస్టు 25(జనంసాక్షి):** రేషన్ డీలర్లకు గత 5 నెలలుగా పెండింగ్ లో ఉన్న కమిషన్ను వెంటనే విడుదల చేసి న్యాయం చేయాలని తెలంగాణ రాష్ట్ర రేషన్ డీలర్ల సంఘం పిలుపుమేరకు కడెం మండల అధ్యక్షులు కే రాజేశ్వర్ డిమాండ్ చేశారు. పెండింగ్లో ఉన్న కమిషన్ను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ కడెం మండల రేషన్ డీలర్లు సోమవారం తాసిల్దార్ ప్రభాకర్ కు వినతి పత్రాన్ని అందజేసి స్థానిక ప్రెస్ క్లబ్లో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన కె రాజేశ్వర్ మాట్లాడారు. ప్రభుత్వ ఉత్తర్వుల మేరకు గత 5 నెలల రేషన్ బియ్యాన్ని పారదర్శకంగా లబ్ధిదారులకు పంపిణీ చేయడం జరిగిందన్నారు. ప్రభుత్వం గత 5 నెలలుగా రేషన్ డీలర్లకు కమిషన్ విడుదల చేయకపోవడంతో రేషన్ డీలర్లు ఆర్థిక ఇబ్బందుల్లోకి కూడుకపోతున్నారన్నారు. కావున ఇప్పటికైనా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రేషన్ డీలర్లకు ఇచ్చే కమిషన్ వేర్వేరుగా కాకుండా పాత పద్ధతిలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రేషన్ డీలర్ల కమిషన్ ఒకేసారి విడుదల చేసి డీలర్ల ఖాతాలలో జమ అయ్యే విధంగా చూడాలని కోరారు. అలాగే పెండింగ్ లో ఉన్న ఏప్రిల్, మే, జూన్, జూలై, ఆగస్టు 5 నెలల కమిషన్ వెంటనే విడుదల చేయాలని విజ్ఞప్తి చేశారు. ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను అమలు చేసి రేషన్ డీలర్లను ఆదుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల రేషన్ డీలర్ల సంఘం నాయకులు, డీలర్లు రాజమణి లక్ష్మీనరసయ్య, అజీజ్ అహ్మద్, రాజేందర్, ప్రసాద్,రాజన్న, చంద్ర విలాస్, మంజుల, శ్రీనివాస్ మండల రేషన్ డీలర్లు పాల్గొన్నారు.

## మండల అభివృద్ధి అధికారికి సన్మానం



**ఖానాపూర్ ఆగస్టు 25 (జనంసాక్షి) :** మండల అభివృద్ధి అధికారిగా రత్నాకర్ రావు బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా జాతీయ మానవ హక్కుల కమిటీ అధ్యక్షుడు ఎం.ఏ.వకీల్ ఆధ్వర్యంలో ఘనంగా సత్కరించారు. సోమవారం ఈ సందర్భంగా ఆయనకు పూల వేసి శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో కార్యాలయ సిబ్బంది ఉన్నారు.

## మట్టి గణపతులను పూజించాలి

- పర్యావరణాన్ని పరిరక్షించాలి
- జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ

**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, (జనంసాక్షి):** మట్టి గణపతులను పూజించి, పర్యావరణాన్ని పరిరక్షించాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ అన్నారు. సోమవారం ఐడిఓసీ కార్యాలయ సమావేశ మందిరంలో కాలుష్య నియంత్రణ మండలి ఆధ్వర్యంలో పంపిణీ చేస్తున్న మట్టి గణపతులను, మట్టి గణపతులు పూజించాలన్న వాల్ పోస్టర్లను అధికారులతో కలిసి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ ఆవిష్కరించారు. అనంతరం కార్యాలయానికి వివిధ పనులపై వచ్చిన ప్రజలకు మట్టి గణపతులను ఉచితంగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ వినాయక చవితి సందర్భంగా ప్రజలు పర్యావరణానికి మేలు కలిగించే మట్టి వినాయక విగ్రహాలను ఏర్పాటు చేసుకుని పర్యావరణ పరిరక్షణలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ప్లాస్టర్ ఆఫ్ పారిస్ విగ్రహాల వలన జల కాలుష్యం ఏర్పడి జీవవైవిధ్యానికి నష్టం కలుగుతుందని సూచించారు. ఈ సందర్భంలో ప్రజలందరూ మట్టి విగ్రహాలను ఏర్పాటు చేసుకోవడం ద్వారా పర్యావరణ పరిరక్షణలో భాగస్వాములు అయినట్లేనని చెప్పారు. వినాయక చవితి పర్వదినాన్ని ఆధ్యాత్మికంగా, ఆనందోత్సాహంగా జరుపుకో వడంతో పాటు పర్యావరణాన్ని కాపాడే దిశగా ప్రతి ఒక్కరూ కృషి చేయాలని స్పష్టం చేశారు. జిల్లా వ్యాప్తంగా కాలుష్య నియంత్రణ మండలి ఆధ్వర్య ంలో వినాయక చవితి పండుగకు 4 వేల మట్టి



విగ్రహాలు ఉచితంగా పంపిణీ చేయడం జరుగుతుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్ర మంలో సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్, అదనపు కలెక్టర్లు అశోక్ కుమార్, విజయలక్ష్మి, డిఆర్డీఓ బాలకృష్ణ, కాలుష్య నియంత్రణ మండలి ఎఈ సుభాష్ నాయక్, ఆయా శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## కేంద్రంలో మోడీ ప్రభుత్వాన్ని కాంగ్రెస్ పార్టీ బదనాం చేస్తుంది

- రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీలన్నీ నెరవేర్చాలి
- బిజెపి సీనియర్ నాయకులు రావుల రామ్‌నాథ్

**నిర్మల్ రూరల్,ఆగస్టు25(జనంసాక్షి):** కేంద్రంలో నరేంద్ర మోడీ ప్రభుత్వాన్ని కాంగ్రెస్ పార్టీ బదనాం చేస్తుందని బిజెపి సీనియర్ నాయకులు రావుల రామ్‌నాథ్ అన్నారు. బిజెపి అధిష్టానం ఇచ్చిన పిలుపు మేరకు రాష్ట్రవ్యాప్తంగా అన్ని తహసీల్దార్ కార్యాలయాల ముందర నిరసన చేపట్టాలన్న కార్యక్రమంలో భాగంగా సోమవారం నిర్మల్ జిల్లా దిలావర్పూర్ మండల కేంద్రంలోని తహసిల్దార్ కార్యాలయం ఎదుట బిజెపి నాయకులు,కార్యకర్తలు నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా రామ్‌నాథ్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికలకు ముందు ఇచ్చినటువంటి 420 హామీలతో పాటు 6 గ్యారెంటీలను నెరవేర్చడం లేదని,రైతులకు రుణమాఫీ చేస్తానని చెప్పి,పూర్తిగా రుణమాఫీ చేయకపోవడం విడ్డూరంగా ఉందన్నారు. అర్హులైన పేదలందరికీ ఇందిరమ్మ ఇల్లు నిర్మిస్తామని చెప్పి అందరికీ ఇవ్వకపోవడం ప్రభుత్వ అసమర్థతకు నిదర్శమని అన్నారు. రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు,పార్టీ ఇన్చార్జ్ కరీంనగర్ లో మాట్లాడుతూ కేంద్రంలో బిజెపి పార్టీ రిగ్గింగ్ చేసి దొంగ ఓట్లతో అధికారంలోకి వచ్చిందని ఆరోపిస్తున్నారని,అలా అయితే రాష్ట్రంలో8 ఎంపీ స్థానాలు బిజెపి పార్టీ గెలుచుకుంటే,మిగతా 8 స్థానాలు కాంగ్రెస్ పార్టీ గెలిచిందని, కాంగ్రెస్ పార్టీ ఏ విధంగా రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిందని స్పష్టం చేయాలని



ఆయన డిమాండ్ చేశారు. లేనిపోని ఆరోపణలతో కాంగ్రెస్ నాయకులు కేంద్రంలోని నరేంద్ర మోడీ ప్రభుత్వంపై బురద చల్లె ప్రయత్నం చేస్తున్నారని, ఎట్టి పరిస్థితుల్లో ప్రజలు నమ్మే పరిస్థితిలో ఎవరూ లేరని కాంగ్రెస్ నాయకులు గమనించాలని ఆయన తెలిపారు. కేంద్ర ప్రభుత్వంపై తప్పుడు ఆరోపణలు చేస్తే రానున్న రోజుల్లో రాష్ట్ర వ్యాప్తంగా అన్ని ప్రభుత్వ కార్యాలయాలు ఎదుట నిరసన కార్యక్రమాలు నిర్వహిస్తామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు సామ రాజేశ్వర్ రెడ్డి ,భోజరాం పటేల్ శైలేశ్వర్ పాల్గొన్నారు.

## మెడికల్ షాపులపై డ్రగ్స్ ఇన్స్పెక్టర్ ఆకస్మిక తనిఖీ

- 1940,1945, చట్టం ప్రకారం నిబంధనలు ఉల్లంఘించిన వారిపై కఠిన చర్యలు తప్పవు
- డ్రగ్స్ ఇన్స్పెక్టర్ కిరణ్ కుమార్



**భీమదేవరపల్లి ఆగస్టు 25(జనంసాక్షి) :** పలు మెడికల్ షాపులపై హనుమకొండ జిల్లా డ్రగ్స్ ఇన్స్పెక్టర్ కిరణ్ కుమార్ ఆకస్మిక తనిఖీలు చేశారు. సోమవారం నాడు భీమదేవరపల్లి మండలం ముల్కనూర్ గ్రామంలో పలు మెడికల్ షాపుల పై తనిఖీలు నిర్వహించారు. తనిఖీలో కొన్ని మెడికల్ షాపుల్లో గడువు ముగిసిన మందులు దొరకగా,మరికొన్ని చోట్ల బిల్లులు,లైసెన్స్ పత్రాలు సక్రమంగా లేవని గుర్తించారు. డ్రగ్స్ అండ్ కాస్మోటిక్స్ యాక్ట్ 1940 ప్రకారం షాపులు నిబంధనలు పాటిస్తు న్నా యా లేదా అనేది పరిశీలించారు. ఈ తనిఖీల్లో మొత్తం 6 మెడికల్ షాపులు పరిశీలి ంచగా,వాటిలో కొన్ని షాపుల్లో ఎంటిపి కిట్ల (గర్భస్రావానికి ఉపయోగించే మందు లు) ను అనధికారికంగా విక్రయిస్తున్నట్లు గుర్తించారు. వైద్యుల ప్రిస్క్రిప్షన్ లేకుండా మందులు అమ్మడం,హెచ్ వాన్ షెడ్యూల్ రిజిస్టర్లను సక్రమంగా నిర్వహిం చకపోవడం వంటి ఉల్లంఘనలు బయటపడ్డాయి. ఈ ఘటనపై సంబంధిత మెడికల్ షాప్ యజమానులపై కేసులు నమోదు చేయగా,సేకరించిన నమూనాలను పరీక్షల కోసంపంపించారు. ఈ సందర్భంగా డ్రగ్స్ ఇన్స్పెక్టర్ కిరణ్ కుమార్ మాట్లాడుతూ, ఎంటిపి కిట్ల విక్రయంలో నిర్లక్ష్యం ప్రజల ఆరోగ్యానికి ముప్పు కలిగించగలదు. డ్రగ్స్ అండ్ కాస్మోటిక్స్ చట్టం 1940, 1945 ప్రకారం నిబంధనలు ఉల్లంఘించిన వారిపై కఠిన చర్యలు తప్పవు అని హెచ్చరించారు. తనిఖీలతో స్థానిక మెడికల్ షాప్ యజమానులు అప్రమత్తమయ్యారు.

## మండల స్థాయి మేళాలో బోధన అభ్యసన ప్రదర్శన





**గూడూరు,ఆగస్టు25(జనంసాక్షి):** గూడూరు బాలుర ఉన్నత పాఠశాలలో సోమవారం మండల స్థాయి బోధన అభ్యసన సామాగ్రి ప్రదర్శన మేళాలో మండలంలోని వివిధ పాఠశాలల నుండి 30 మంది ఉపాధ్యా యులు,30 మంది బోధన అభ్యసన సామాగ్రి టిఎల్ఎం ప్రదర్శనకు తీసుకు తీసుకురావడం జరిగిందని, తెలుగు, ఇంగ్లీష్,గణితం, పరిసరాల విజ్ఞానం సబ్జెక్టులకు సంబంధించినటువంటి బోధన అభ్యసన సామాగ్రి ఈ మేళా కు తీసుకొచ్చారాని,ఈ మేళాలో నుండి అత్యుత్తమ ఎగ్జిబిట్లకు 10 మంది,జిల్లా స్థాయిలో ఈనెల 26న, అనంతరం మోడల్ స్కూల్ లో జరిగే పోటీలకు ఎంపిక కావడం జరిగిందని, ఇట్టి కార్యక్రమాన్ని మండల విద్యాశాఖ అధికారి రవికుమార్,బాలుర ఉన్నత కాంప్లెక్స్ హె డ్మాస్టర్ సత్యనారాయణ,బాలికల ఉన్నత పాఠశాల కాంప్లెక్స్ హెడ్మాస్టర్ సుజాత ప్రారంభించారు. అనంతరం ఈ మేళాను ప్రాథమిక పాఠశాల విద్యార్థులు ఆసక్తిగా తిలకించారు. ఈ కార్యక్రమంలో మండలంలోని ఉన్నత పాఠశాల,ప్రాథమిక, ప్రాథమికోన్నత,పాఠశాలల ఉపాధ్యాయులు ఉత్సాహంతో పాల్గొన్నారు.

# ప్రజల సమస్యలు పరిష్కరించాలి

## భూపాలపల్లి నియోజకవర్గ ఇన్చార్జి చందుపట్ల కీర్తి రెడ్డి డిమాండ్



**టేకుమట్ల ఆగస్టు 25 జనంసాక్షి**టేకుమట్ల మండల కేంద్రంలో భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షుడు గుర్రపు నాగరాజు గౌడ్ ఆధ్వర్యంలో మండలంలోని పలు ప్రజా సమస్యలపై మండల కేంద్రంలోని తహసిల్దార్ కార్యాలయానికి ర్యాలీగా వెళ్లి స్థానిక తహశీల్దార్ కు వినతిపత్రం అందజేశారుఅనంతరం బిజెపి రాష్ట్ర అధికార ప్రతినిధి భూపాలపల్లి నియోజకవర్గ ఇన్చార్జి చందుపట్ల కీర్తిరెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ 6 గ్యారంటీలు 420 హామీల పేరుతో ప్రజలకు మాయమాటలు చెప్పి గద్దె నెక్కిందని వాటన్నిటిని వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేసారు.మండలంలో ఏ గ్రామం చూసినా సమస్యలే కనపడుతున్నాయన్నారు. రణమాఫీ జరగని రైతులందరికీ వెంటనే రుణమాఫీ చేయాలి. రైతులకు యూరియా కొరత లేకుండా చర్యలు తీసుకోవాలి. నూతన రేషన్ కార్డుల మంజూరులో జాప్యం జరుగుతుందని, జాప్యం వల్ల ప్రజలు ఇతర ప్రభుత్వ పథకాలు పొందడంలో ఇబ్బందులు ఎదుర్కుంటున్నారని, వెంటనే అర్హులందరికీ నూతన రేషన్ కార్డులు జారీ చేయాలి. ప్రతి గ్రామంలో సైడ్ డ్రైనేజీల నిర్మాణం పారిశుద్యం పై వెంటనే దృష్టి సారించాలి వర్షాకాలం లో వైరల్ జ్వరాలు సోకే అవకాశం ఉంది కాబట్టి మండలంలోని అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో డాక్టర్లు తప్పకుండా అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలి. టేకుమట్ల, గర్మిళ్లపల్లి ఉన్నత పాఠశాలల్లో టాయిలెట్స్ వాడకానికి వీలుగా లేక పిల్లలు రోడ్ల పైకి వస్తున్నారని, వెంటనే ఆ పాఠశాలల్లో టాయిలెట్ల మరమ్మతులు చేసి పునరుద్ధరించాలి.టేకుమట్ల మండల కేంద్రంలో పల్లె దవాఖాన నిధుల లేమితో ప్రారంభానికి నోచుకోవట్లేదని, వెంటనే నిధులు విడుదల చేసి పల్లె దవాఖాన ను ప్రారంభించి ప్రజలకు అందుబాటులోకి తీసుకరావాలి.కలికొటపల్లి డబల్ బెడ్రూం ఇండ్లలో నివసిస్తున్న కుటుంబాలు సమస్యలతో సహవాసం చేస్తున్నారు, మంచి నీరు, టాయిలెట్లు, సీసీ రోడ్డు డ్రైనేజీ లాంటి కనీస వసతులు లేక ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని వెంటనే వారి సమస్యలు పరిష్కరించాలి.మండల కేంద్రం నుండి అంకుషాపూర్, సుబ్బక్కపల్లి, నవాబు పేట, మొగుళ్లపల్లి మీదుగా పరకాలకి బస్సు సర్వీసు పునరుద్ధరించాలి. మండలంలో చాలా రోడ్లు దెబ్బతిన్నాయని వాటి మరమ్మతు లేదా పునర్నిర్మాణం చేపట్టాలి మండల కేంద్రంలో జూనియర్ కాలేజీ ఏర్పాటుకై చర్యలు తీసుకోవాలి మండలంలో ఇసుక రవాణా నిరంతరంగా జరుగుతుందని, అక్రమ రవాణాను అరికట్టాలి అని కీర్తి రెడ్డి డిమాండ్ చేసారుఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు నిషిధర్ రెడ్డి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వెన్నంపల్లి పాపయ్య, లింగంపల్లి ప్రసాద్ రావు, జిల్లా ప్రధాన కార్యదర్శులు రవికిరణ్ , పెండ్యాల రాజు, జిల్లా సోషల్ మీడియా ఇంచార్జ్ దుగ్యాల రాంచందర్ రావు, మాజీ మండల అధ్యక్షుడు దేశెట్టి గోపాల్, మండల ప్రధాన కార్యదర్శులు బండారి సమ్మయ్య, గాజుల అజయ్, జిల్లా కౌన్సిల్ మెంబెర్ నాంసాని రమేష్, మహిళా మోర్చా నాయకురాలు నల్ల సునీత రెడ్డి, సీనియర్ నాయకులు బట్టల మొగిలి, శ్రీపతి రవి, చాటకొల్ల తిరుపతి, గుండబోయిన తిరుపతి, కల్లాల సాయిలు, దేశిని రాజమల్లు , వర్మాని వెంకటేశ్వర్లు, మూడెత్తుల కొమురయ్య, పంజాల కుమార్, పలు గ్రామాల బూత్ అధ్యక్షులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# గణేశ్ నవరాత్రి ఉత్సవాలకు అంతరాయం లేకుండా చూడాలి

## జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ



**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, (జనంసాక్షి):**వినాయక చవితి వేడుకల సందర్భంగా విగ్రహాల ప్రతిష్ఠాపన నుండి నవరాత్రులు, నిమజ్జనాల వరకు ఎటువంటి అంతరాయం లేకుండా పటిష్ఠమైన భద్రతా చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మఅధికారులను ఆదేశించారు. ఈ నెల 27న వినాయక చవితి పండుగను పురస్కరించుకుని మండపాల్లో విగ్రహాల ఏర్పాటు, నిమజ్జన కార్యక్రమాలపై ఐడిఓసి కార్యాలయంలో రెవెన్యూ, పోలీస్, పంచాయతీ రాజ్, ఆర్ అండ్ బి, వైద్య, దేవాదాయ, అగ్నిమాపక, విద్యుత్, ఎక్సైజ్ తదితర శాఖల అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రతి విభాగం సమన్వయంతో పనిచేసి పండుగ వేడుకలు ఎటువంటి ఇబ్బందులు లేకుండా నిర్వహించడానికి అవసరమైన ఏర్పాట్లు చేయాలని సూచించారు. మండపాలకు విద్యుత్తు సరఫరాకు, మైకు ఏర్పాట్లుకు తప్పనిసరి అనుమతి తీసుకోవాలని సూచించారు. లూజు విద్యుత్తు వైర్లు వాడరాదని, ఎంసిబి వేయాలని, వేలాడే విద్యుత్తు తీగల నుండి వైర్ల ఏర్పాటు ద్వారా ప్రమాదం వాటిల్లే అవకాశం ఉందని తెలిపారు. మండపాల వద్ద వ్యర్థాలు వేసేందుకు అనువుగా డస్ట్ బిన్స్ ఏర్పాటు చేయాలని తెలిపారు. విద్యుత్తు తీగల క్రింద విగ్రహాలు ఏర్పాటు వల్ల విద్యుత్తు ప్రమాదం వాటిల్లే అవకాశం ఉందని జాగ్రత్తలు పాటించాలని స్పష్టం చేశారు. శాంతియుత వాతావరణంలో గణేష్ విగ్రహాలు ఏర్పాటు, నిమజ్జన ఉత్సవాలు జరగాలని అన్నారు. నిమజ్జనం రోజున అత్యవసర వైద్య కేంద్రాల ఏర్పాటుతో పాటు మహాదేవపూర్, జిల్లా ప్రధాన ఆసుపత్రిలో వైద్యులు, సిబ్బంది అందుబాటులో ఉండాలని తెలిపారు. అత్యవసర సేవలకు అంబులెన్స్ సేవలు వినియోగించడానికి సిద్ధంగా ఉంచాలన్నారు. ముఖ్యంగా కాళేశ్వరం వద్ద విగ్రహాల నిమజ్జనం జరుగుతుందని తెలిపారు. అన్ని మండలాల్లో నిమజ్జనానికి నీటి వనరులను గుర్తించాలని, నిమజ్జనం చేయడానికి అనుమతి ఉన్న ప్రదేశంలో నిమజ్జనం చేయాలని తెలిపారు. గణేష్ శోభా యాత్ర సందర్భంగా క్రమసంఖ్యలో వెళ్ళడానికి అనువుగా నంబర్లు కేటాయించాలన్నారు. మండపాల ఏర్పాటును పోలీస్ రిజిస్టర్ చేసుకోవాలని తెలిపారు. ఉత్సవాల నిర్వహణకు జిల్లా యంత్రాంగం తరపున పూర్తి స్థాయిలో సహాయ సహకారాలు అందిస్తామని తెలిపారు. శోభాయాత్ర సందర్భంగా రహదారులపై గుంతలకు మరమ్మతులు చేపట్టాలని తెలిపారు.జిల్లాలో గతంలో కూడా సహృద్భావ వాతావరణంలో ఈ వేడుకలు జరిగాయని, ఈ దఫా అదే స్ఫూర్తితో గణేష్ ఉత్సవాలు జరుపుకోవాలని ఆయన సూచించారు.నిమజ్జన ప్రాంతాల్లో విద్యుత్తు, క్రేన్లు, మంచినీరు ఏర్పాటు చేయాలని, పారిశుద్ధ్య కార్యక్రమాలు చేపట్టాలని తెలిపారు. ఎలాంటి అవాంఛనీయ ఘటనలకు తావు లేకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. వేడుకల నిర్వహణ సజావుగా జరిగేలా అధికారులు పర్యవేక్షణ చేయాలని ఆయన స్పష్టం చేశారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్లు అశోక్ కుమార్, విజయలక్ష్మి, కాటారం సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్, డిపిఓ శ్రీలత, అగ్నిమాపక అధికారి శ్రీనివాస్, ఆర్డిఓ రవి, ఆయా శాఖల అధికారులు పాల్గొన్నారు.

# విద్యార్థుల సమస్యలు పరిష్కరించాలి బిఎస్ఎఫ్ఐ




**పరకాల, ఆగస్టు 25 (జనం సాక్షి):**విద్యార్థుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ సోమవారం రోజున పరకాల పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఎస్ఎఫ్ఐ నాయకులు నిరసన తెలియజేశారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు బొచ్చు కళ్యాణ్ మాట్లాడుతూ రాష్ట్రంలో ఉన్న ప్రభుత్వ పాఠశాలలో కళాశాలలో మౌలిక సదుపాయాలు కల్పించాలని, పెండింగ్లో ఉన్న 8000 కోట్ల పైచిలుకు స్కాలర్షిప్,ఫీజు రీయింబర్మెంట్ వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. విద్యార్థులకు కళాశాలలో మౌలిక సదుపాయాలు లేక అనేక ఇబ్బందులు పడుతున్నారని, ఇంటర్మీడియట్ విద్యార్థులకు మధ్యాహ్న భోజనం ఏర్పాటు చేయాలని కోరారు.పరకాల పట్టణంలో ఎస్ఎంహెచ్ హాస్టల్ కు సొంత భవనాలు నిర్మించి,గ్రామాల నుండి వచ్చి చదువుకునే విద్యార్థులకు సరైన సమయానికి బస్సు ప్రయాణాలు ఏర్పాటు చేయాలని ,విద్యార్థుల పట్ల చిన్నచూపు చూస్తున్న రాష్ట్ర వైఖరి మార్చుకొని విద్యార్థులను అన్ని విధాల ఆదుకొని వారి సమస్యలను తీర్చాలని డిమాండ్ చేశారు. లేదంటే రాష్ట్రవ్యాప్తంగా ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో ఉద్యమాలు నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ మండల అధ్యక్షులు మడికొండ ప్రశాంత్, ఎస్ఎఫ్ఐ పట్టణ అధ్యక్షులు బొచ్చు ఈశ్వర్, ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ సభ్యులు బొజ్జ హేమంత్ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# డీజే సౌండ్ సిస్టంను వినియోగిస్తే చర్యలు తప్పవు

## ఎస్సై దూలం పవన్ కుమార్



**పాలకుర్తి, ఆగస్టు 25 (జనం సాక్షి)** గణపతి నవరాత్రి ఉత్స వాల్లో భాగంగా గణపతి ఉత్సవ నిర్వాహకులు డిజె సౌండ్ సిస్టం ను వినియోగిస్తే చట్టరీత్యా చర్యలు తీసుకుని కేసులు నమోదు చేస్తా మని. పాలకుర్తి ఎస్ఐ దూలం పవన్ కుమార్ హెచ్చరించారు. సోమవారం మండలంలోని సౌం డ్ సిస్టమ్, డీజే ఆపరేటర్స్ లతో స్థానిక పోలీస్ స్టేషన్ లో ఎస్సై పవన్ కుమార్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ రాబోవు గణపతి నవరాత్రి ఉత్సవాలలో సౌండ్ సిస్టం,డీజే ఆపరేటర్స్ ఎట్టి పరిస్థితిలో కూడా డీజే పెట్టకూడదని. అధిక డెసిబిల్స్ తో, సౌండ్స్ పెట్టడం వల్ల మనుషుల ప్రాణాలు కోల్పోయే ప్రమాదం ఉందని యువత త్రాగిన మత్తులో, ఎవరి మాట వినక గొడవలు జరుగుతున్నాయని అన్నారు, ఇట్టి నిబంధనలను దాటి ఎవరైనా ప్రవర్తిస్తే, వారిపై కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు.

# కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్



**నెరడిగొండ ఆగస్టు25(జనంసాక్షి)**కాంగ్రెస్ పార్టీబూటకపు 420 హామీలను ఇచ్చి గద్దెనెక్కిన కాంగ్రెస్ ఇచ్చిన అన్ని హామీలను అమలు చేయాలని బీజేపీ అధ్యక్షుడు ఆకుల రాజశేఖర్ అన్నారు.సోమవారం రోజున భారతీయ జనతా పార్టీ మండల శాఖ ఆధ్వర్యంలో గత శాసనసభ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన 6 గ్యారంటీ లు 420 హామీల పైన మండల తహశీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు.ఈ సందర్భంగా మండల అధ్యక్షులు ఆకుల రాజశేఖర్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ బూటకపు హామీలను ఇచ్చి గద్దెనెక్కిందని,ఎన్నికల్లో 420 హామీలు ఇచ్చి ఎ ఒక్క హామీని కూడా అమలు చేయ్యక పోగా అబద్ధపు మాటలతో,ప్రచారాలతో ప్రజలను మోసం చేస్తుందని అన్నారు.ఇటివల కురిసిన భారీ వర్షాలకు నష్టపోయిన రైతులకు ఎకరాకు రూ.15వేలు రూపాయల నష్టపరిహారం చెల్లించి కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ఫసల్ భీమా పథకాన్ని వేంటనే రైతులకు అమలు చేసి న్యాయం చేయాలని డిమాండ్ చేశారు.ఇచ్చిన హమిలను అమలు చేయ్యాలి తహశీల్దార్ కి వినతి పత్రాన్ని అందించారు.ఈ కార్యక్రమంలో సినీయర్ నాయకులు పరుశురాం జాదవ్ రాజేంధర్ రెడ్డి జిల్లా ఓబీసీ మోర్చ ఉపాధ్యక్షులు గట్టు నారాయణ కిషన్ మోర్చ మండల అధ్యక్షులు వేంకటేష్ మాజీ ఎంపిటిసిలు కృష్ణ దృవ రాజు అడెపు రమేష్ సినియర్ నాయకులు కోట్నక్ కోటేష్ శ్రీధర్ రెడ్డి రంజిత్ రాజేశ్వర్ భీంరావ్ తదితరులు పాల్గొన్నారు.

## మండల స్థాయి మేళాలో బోధన అభ్యసన ప్రదర్శన



**గూడూరు,ఆగస్టు25(జనం సాక్షి):**గూడూరు బాలుర ఉన్నత పాఠశాలలో సోమవారం మండల స్థాయి బోధన అభ్యసన సామాగ్రి ప్రదర్శన మేళాలో మండలంలోని వివిధ పాఠశాలల నుండి 30 మంది ఉపాధ్యాయులు,30 మంది బోధన అభ్యసన సామాగ్రి టిఎల్ఎం ప్రదర్శనకు తీసుకు తీసుకురావడం జరిగిందని, తెలుగు,ఇంగ్లీష్,గణితం, పరిసరాల విజ్ఞానం సబ్జెక్టులకు సంబంధించినటువంటి బోధన అభ్యసన సామాగ్రి ఈ మేళా కు తీసుకొచ్చారాని,ఈ మేళాలో నుండి అత్యుత్తమ ఎగ్జిబిట్లకు 10 మంది,జిల్లా స్థాయిలో ఈనెల 26న, అనంతరం మోడల్ స్కూల్ లో జరిగే పోటీలకు ఎంపిక కావడం జరిగిందని, ఇట్టి కార్యక్రమాన్ని మండల విద్యాశాఖ అధికారి రవికుమార్,బాలుర ఉన్నత కాంప్లెక్స్ హెడ్మాస్టర్ సత్యనారాయణ,బాలికల ఉన్నత పాఠశాల కాంప్లెక్స్ హెడ్మాస్టర్ సుజాత ప్రారంభించారు .అనంతరం ఈ మేళాను ప్రాథమిక పాఠశాల విద్యార్థులు ఆసక్తిగా తిలకించారు.ఈ కార్యక్రమంలో మండలంలోని ఉన్నత పాఠశాల,ప్రాథమిక, ప్రాథమికోన్నత,పాఠశాలల ఉపాధ్యాయులు ఉత్సాహంతో పాల్గొన్నారు.

## కాళేశ్వర ఆలయంలో నూతన అర్చకులకు విధుల కేటాయింపు



**కాళేశ్వరం , ఆగస్టు 26, ( జనం సాక్షి)** భూపాలపల్లి జిల్లా లోని ప్రముఖ పుణ్య క్షేత్రం కాళేశ్వరం లోని శ్రీ కాళేశ్వర ముక్తేశ్వర ఆలయంలో ఇటీవల నూతనంగా నియామకమైన నలుగురు అర్చకులు విధులలో చేరారు. సంగనభట్ల విజయ్ కుమార్, రావుల రాజకుమార్, త్రిపురారి శ్రావణ్ కుమార్, కాకిరాల పవన్ శర్మ లకు దేవాదాయ శాఖ కమిషనర్ ఉత్తర్వుల ప్రకారం నియామక ఉత్తర్వులను ఆలయ ఈవో మహేష్ అందజేశారు. గత నెల రోజుల క్రితం నూతనంగా సెలెక్ట్ అయిన ఐదుగురు అర్చకులలో ఒకరిపై ఆరోపణలు రావడంతో నూతనంగా సెలెక్ట్ అయిన అర్చకులు అందరిపై పోలీసు విచారణకు ఆలయ ఈ ఓ సూచించారు. నలుగురి అర్చకులకు పోలీసులు క్లియరెన్స్ సర్టిఫికెట్ ఇవ్వడంతో తాజాగా వారిని విధులలోనికి తీసుకుంటున్నట్టు ఆలయ ఈవో ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఉప ప్రధాన అర్చకులు మనకంటే నగేష్ శర్మ, ఆలయ సీనియర్ అసిస్టెంట్ చంద్రశేఖర్ పాల్గొన్నారు

## స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్‌కు గుణపాఠం చెప్పాలి



**పరకాల, ఆగస్టు 25 (జనం సాక్షి):**రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ కు గుణ పాఠం చెప్పాలని, యువతను మోసం చేసిన కాంగ్రెస్ పార్టీని రానున్న ఎన్నికల్లో ఓడించాలని పరకాల మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు చింతిరెడ్డి మధుసూదన్ రెడ్డి కార్యకర్తలకు పిలుపునిచ్చారు. సోమవారం నిర్వహించిన విస్తృత స్థాయి కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రైతుల యూరియా కష్టాలు తీర్చలేని కాంగ్రెస్ ప్రభుత్వమని ఎద్దేవ చేశారు. మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మరెడ్డి నాయకత్వంలో మండలంలోని అన్ని గ్రామాలను సంపూర్ణంగా అభివృద్ధి చేశామన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తరువాత గ్రామాల్లో అభివృద్ధి శూన్యమన్నారు. మండలాభివృద్ధికి మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి తెచ్చిన నిధులను రద్దుచేసి అభివృద్ధిని కాంగ్రెస్ నాయకులు అడ్డుకుంటున్నారని, సంక్షేమ పథకాల పేరుతో కాంగ్రెస్ నాయకులు ప్రజలను భయభ్రాంతులకు గురిచేస్తూ వసూళ్ల దందా చేస్తున్నారన్నారు. పోలీసులను, అధికారాన్ని అడ్డుపెట్టుకొని ప్రజలపై, పార్టీ కార్యకర్తలపై దాడుల చేస్తున్నారన్నారని విమర్శించారు.ఈ కార్యక్రమంలోని బిఆర్ఎస్ నాయకులు నేతాని శ్రీనివాస్ రెడ్డి,గుర్జపెల్లి ప్రకాష్ రావు,మాజీ జడ్పీటీసీ చిలువేరు మొగిలి, గుండె బోయిని నాగయ్య గంట సమిరెడ్డి, ఆముదాలపెల్లి అశోక్,కోరే రమేష్, శితరాసి సనత్ కుమార్, ఎరుకొండ శ్రీనివాస్, మాజీ సర్పంచులు, ఎంపీటీసీలు, నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## స్థానిక సంస్థల ఎన్నికల్లో బీఆర్ఎస్ సత్తా చాటాలి



**నడికూడ, ఆగస్టు 25 (జనం సాక్షి):**పరకాల మాజీ శాసనసభ్యులు చల్లా ధర్మారెడ్డి ఆదేశాల మేరకు నడికూడ మండల సమన్వయ కమిటీ ఆధ్వర్యంలో పులిగిల్ల, రాయపర్తి గ్రామాలలో బిఆర్ఎస్ పార్టీ శ్రేణులతో మండల అధ్యక్షుడు దురిశెట్టి చంద్రమౌళి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్థానికసంస్థల్లో బి ఆర్ ఎస్ పార్టీ సత్తా చాటాలని, కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకెల్లాలని పిలుపునిచ్చారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వం లో మంజూరు చేసిన అభివృద్ధి పనులను పూర్తి చేయకుండా, రైతులకి పంట సాగుకు తగినంత యూరియా స్టాక్ అందుబాటులొ ఉంచకుండా అన్ని వర్గాల ప్రజలను ఇబ్బందుల కి గురి చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వానికి రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రజలు తగిన గుణపాఠం చెప్పాలనిఅన్నారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ జిల్లా నాయకులు మేడిపల్లి శోభన్,సమన్వయ కమిటీ సభ్యులు చందా కుమారస్వామి,నందికొండ జైపాల్ రెడ్డి,మచ్చ రవీందర్, బీముడి నాగిరెడ్డి,మండల యూత్ నాయకులు ముస్కే రాము, సురాబు శ్రీకాంత్,గుడికందుల శివ, రాయపర్తి గ్రామ కమిటీ అధ్యక్షులు పోశాల బిక్షపతి, పులిగిల్ల గ్రామ కమిటీ ప్రధాన కార్యదర్శి అల్లే మహేందర్, మాజీ ప్రజాప్రతినిధులు,నాయకులు, స్థానిక కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా ప్రభుత్వం పై విశ్వాసంతో కాంగ్రెస్ పార్టీలో చేరిక



### ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి

**పరకాల, ఆగస్టు 25 (జనం సాక్షి):**కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ సంక్షేమ పథకాలకు ఆకర్షితులై స్వచ్ఛందంగా బిఆర్ఎస్ నుండి కాంగ్రెస్ లో చేరుతున్నారని పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాష్ రెడ్డి అన్నారు.సోమవారం హనుమకొండ భవాని నగర్ ఎమ్మెల్యే నివాసంలో సంగెం మండలం గవి చర్ల గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ నాయకులు పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలోకి చేరారు. అనంతరం వారికి కాంగ్రెస్ పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి సాధారణంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజలతో మమేకమై,అభివృద్ధి పథంలో ముందుకు సాగిస్తున్న కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం పట్ల విశ్వాసంతో బిఆర్ఎస్ పార్టీ నుండి కాంగ్రెస్ పార్టీలోకి భారీగా చేరికలు జరుగుతున్నాయి అని అన్నారు.గ్రామీణాభివృద్ధి, సంక్షేమ పథకాల అమలులో కాంగ్రెస్ ప్రభుత్వమే ప్రత్యామ్నాయం అని ప్రజలు గ్రహించారని అన్నారు .కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, ప్రజల అభ్యున్నతికి తీసుకుంటున్న నిర్ణయాలు ప్రతి వర్గానికీ నచ్చుతున్నాయి అని తెలిపారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ జెండా ఎగురవేయాలని కాంగ్రెస్ పార్టీ నాయకులకు కార్యకర్తలకు పిలుపునిచ్చారు. కొత్తగా చేరిన కార్యకర్తలకు స్వాగతం పలుకుతూ పాత, కొత్త లేకుండా అందరూ కలిసి కట్టుగా సమన్వయంతో కాంగ్రెస్ పార్టీ అభివృద్ధికి కృషి చేయాలన్నారు. కాంగ్రెస్ పార్టీలో చేరిన వారిలో రజక సంఘం అధ్యక్షులు ముప్పు సమ్మయ్య, మాజీ వార్డ్ మెంబర్స్ బర్ల సాంబయ్య, వెలిశాల రవి, ముప్పు రమేష్,రాములు, ముదిరాజ్ సంఘం నాయకులు మాజీ వార్డ్ మెంబర్ రావుల బిక్షపతి, కుమారస్వామి, సాయిలు, శ్రీనివాస్, దాదాపు 70 మంది పార్టీలోకి చేరారు.

## అతిత్వరలో నగదు రహిత హెల్త్ కార్డులు

### ఎమ్మెల్సీ పింగిలి శ్రీపాల్ రెడ్డి

**పర్వతగిరి ఆగస్టు 25: (జనం సాక్షి)**జెడ్ పి హెచ్ ఎస్ కొంకపాక ఉన్నత పాఠశాలలో పనిచేస్తూ పదవీ విరమణ పొందిన పిఆర్టియు రాష్ట్ర ఉపాధ్యక్షులు దుంపేటి విశ్వనాథం స్కూల్ అసిస్టెంట్ సోషల్ పదవీ విరమణ అభినంద సభ కొంకపాక హెడ్మాస్టర్ అల్లందాసు బిక్షపతి అధ్యక్షతన జరిగింది ఈ కార్యక్రమంలోముఖ్యఅతిథిగా పాల్గొన్న ఎమ్మెల్సీ శ్రీ పింగిలి శ్రీపాల్ రెడ్డి మాట్లాడుతూ విశ్వనాథం కి మరియు వారికి 28 సంవత్సరాలు అనుబంధం ఉంది అని నెక్కొండ మండల ప్రధాన కార్యదర్శి నుండి రాష్ట్ర అధ్యక్షుడిగా ఎదిగిన తాను నేడు ఎమ్మెల్సీ అయిన నాతో ప్రతి విషయంలో వెన్నంటి ఉన్న వ్యక్తి విశ్వనాథం ని అతడు సంఘానికి మరియు పిల్లలకు చేసిన సేవలు అనిర్వచనీయమైనవని కొనియాడారు.అలాగే సెప్టెంబర్ ఒకటవ తారీఖు రోజున జరుగు పెన్షన్ విద్రోహ దినం సందర్భంగా చేపట్టే ధర్నా కార్యక్రమంలొ ఉపాధ్యాయులు అధిక సంఖ్యలో పాల్గొనాలని, త్వరలోనే నగదు రహిత హెల్త్ కార్డులు ప్రభుత్వంతో మాట్లాడి ఇప్పించే బాధ్యత ఎమ్మెల్సీగా నేను తీసుకుంటానని గతంలో కంటే మంచి పిఆర్సి ఇప్పించే బాధ్యత కూడా నాదేనని అన్నారు.ఈ కార్యక్రమంలో వరంగల్ జిల్లా అధ్యక్షులు ఈదునూరి రవీందర్ రెడ్డి ప్రధాన కార్యదర్శి నకిరెడ్డి మహేందర్ హనుమకొండ జిల్లా అధ్యక్షులు మండల తిరుపతి రెడ్డి ప్రధాన కార్యదర్శి పలిత శ్రీహరి పర్వతగిరి మండల విద్యాశాఖ అధికారి గాయపు లింగారెడ్డి పి ఆర్ టి యు పర్వతగిరి మండల శాఖ అధ్యక్షులు భూక్య రాములు ప్రధాన కార్యదర్శి మేడిది నాగేశ్వరరావు రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు పొనుగోటి అశోక్ రావు దీకొండ నరసింహారావు జిల్లా, మండల బాధ్యులు ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.



## స్థానిక సంస్థ ఎన్నికల్లో బిజెపి గెలవడం ఖాయం



**నల్లబెల్లి, ఆగస్టు 25 (జనంసాక్షి):** రాబోయే స్థానిక సంస్థ ఎన్నికల్లో బిజెపి గెలవడం ఖాయమని బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి గోగుల రాణా ప్రతాపరెడ్డి అన్నారు. మండలంలోని రంగాపురం గ్రామానికి చెందిన కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలకు చెందిన పలువురు ఆ పార్టీలకు రాజీనామా చేసి కాంగ్రెస్ పార్టీ మాజీ మండల కార్యదర్శి ఓరుగంటి రాజు,బిజెపి మండల పార్టీ అధ్యక్షుడు తడుక వినయ్ గౌడ్ ఆధ్వర్యంలో రాణా ప్రతాపరెడ్డి సమక్షంలో సోమవారం బీజేపీలో చేరారు. ఈ సందర్భంగా వారికి బిజెపి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం అతను మాట్లాడుతూ కాంగ్రెస్, బీఆర్ఎస్ మోసపూరిత మాటలను నమ్మే పరిస్థితుల్లో ప్రజలు లేరని రానున్న ఎన్నికల్లో వారికి తగిన గుణపాఠం చెప్తారని తెలిపారు. దేశ ప్రధాని నరేంద్ర మోడీ చేస్తున్న అభివృద్ధి పనులను చూసి పార్టీలోకి చేరుతున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి ఈర్ల నాగరాజు, ఉపాధ్యక్షులు గుర్రపు నాయకులు యాదగిరి, మైబు, రాజేష్, శివ తదితరులు పాల్గొన్నారు.

# సమస్యల సాధనలో ముందుండాలి

## స్థానిక సంస్థల ఎన్నికలకు సన్నద్ధంగా ఉండాలి పిలుపునిచ్చిన మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్



రామకృష్ణాపూర్, ఆగస్ట్ 25 (జనంసాక్షి):ప్రజా సమస్యలను నేరుగా తెలుసుకునేందుకే బిఆర్ఎస్ పార్టీ అధ్వర్యంలో చెన్నూరు నియోజకవర్గంలో పెద్దస్థాయిలో సమావేశం నిర్వహించనున్నట్లు చెన్నూరు మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్ అన్నారు. కుర్మపల్లి లోని ఆయన ఇంట్లో ఏర్పాటు చేసిన స్థానిక సంస్థల ఎన్నికల సన్నాహక సమీక్ష సమావేశములో మాట్లాడారు. ఇరవై నెలల కాంగ్రెస్ ప్రభుత్వ పాలనలో ప్రజలకు ఇచ్చిన హామీలు నెరవేర్చలేని స్థితిలో ప్రభుత్వం ఉందన్న భావాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లాలని కార్యకర్తలకు సూచించారు. ఈ నెల 28 వ తేదీ నుండి రామకృష్ణాపూర్, మందమర్రి, చెన్నూరు, భీమారం, జైపూర్ పట్టణాలలో కార్యక్రమాలు మొదలు పెట్టడం జరుగుతుందని, ప్రజలకు జరుతున్న అన్యాయాలను ప్రశ్నించడానికి ఈ వేదిక ఉపయోగపడుతుందని పేర్కొన్నారు. నియోజకవర్గంలో ఇస్తానన్న నలభై ఐదు వేల ఉద్యోగాలు ఎమ్మెల్యే వివేక్ ఎందుకు ఇప్పటికీ ఇవ్వలేదని ప్రశ్నించారు. స్కిల్ డెవలప్మెంట్ సెంటర్లు ఏర్పాటు చేస్తానన్న మాట ఎటుపాయే అని ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వ అభయహస్తం అమలు గాలికి వదిలేశారన్నారు. ఎరువుల కొరత, కళ్యాణ లక్ష్మి తులం బంగారం, కరెంట్ కోతలు, రైతు బంధు, బరోసా, రుణ మాఫీలు ఇలా ఎన్నో సంక్షేమ పథకాలు అమలు చేయడం లేదని మండిపడ్డారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలు నాయకులు సిద్ధంగా ఉండాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ఇంచార్జ్ డా. రాజరమేష్, మండల, పట్టణ అధ్యక్షులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ర్యాగింగ్‌కు పాల్పడితే క్రిమినల్ చర్యలు తీసుకుంటాం

## బెల్లంపల్లి వన్ టౌన్ సీఐ శ్రీనివాస రావు



బెల్లంపల్లి, ఆగష్టు 25, (జనంసాక్షి)ర్యాగింగ్ కు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని, ర్యాగింగ్ మన సంస్కృతి కాదని, ఇలాంటి విష సంస్కృతికి ఎవరూ పాల్పడవద్దని, తోటి విద్యార్థులను ఇబ్బందులకు గురి చేయొద్దని, ర్యాగింగ్ చేయడం నేరం, ర్యాగింగ్ లాంటి అసాంఘిక చర్యకు పాల్పడితే చట్టపరమైన కఠిన చర్యలు తప్పవని, ప్రొహిబిషన్ ఆఫ్ ర్యాగింగ్ చట్టం యాక్ట్ 1997 నుండి అమల్లోకి వచ్చిందని బెల్లంపల్లి వన్ టౌన్ సీఐ శ్రీనివాస రావు అన్నారు. సోమవారం ఆయన బెల్లంపల్లి పట్టణంలోని పాలిటెక్నిక్ కళాశాలలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. . ముఖ్యంగా సీనియర్ల ముసుగులో జూనియర్ విద్యార్థుల పట్ల అసాంఘిక కృత్యాలకు పాల్పడేవారిపై కఠినంగా వ్యవహరిస్తూ విద్యాసంస్థల నుండి తొలగించడంతో పాటు ర్యాగింగ్ లాంటి చర్యలకు పాల్పడే విద్యార్థులపై క్రిమినల్ చర్యలు తీసుకుంటామన్నారు. ర్యాగింగ్ కు పాల్పడిన విద్యార్థుల విద్య, ఉద్యోగ, భవిష్యత్తు అవకాశాలపై తీవ్ర ప్రభావం పడుతుందని హెచ్చరించారు. విద్యా సంస్థల్లో ర్యాగింగ్ నియంత్రణకై యాజమాన్యం ప్రత్యేక చర్యలు తీసుకోవాల్సి వుంటుందన్నారు. ప్రతి విద్యా సంస్థల్లో యాంటీ ర్యాగింగ్ కమిటీలు స్క్వాడ్‌లను ఏర్పాటు చేయాలని, నూతనంగా వచ్చిన విద్యార్థుల కోసం ప్రత్యేక పర్యవేక్షణ వుండాలని, ముఖ్యంగా ర్యాగింగ్ వ్యతిరేక అవగాహన కార్యక్రమాలతో పాటు సెమినార్లు, వర్క్‌షాపులు నిరంతరం నిర్వహించాలన్నారు. విద్యార్థులు ఫిర్యాదు చేసేందుకుగాను 24 గంటల హెల్ప్‌లైన్ నంబర్లను విద్యాసంస్థల యాజమాన్యం అందుబాటులో వుంచాలన్నారు. విద్యార్థులు సహ విద్యార్థులపై ఎటువంటి వేధింపులు, దౌర్జన్యాలు, అసభ్య కార్యకలాపాలకు పాల్పడవద్దన్నారు. ఎవరైన ర్యాగింగ్‌కు గురైతే తక్షణమే ప్రిన్సిపాల్, యాజమాన్యం, పోలీసులకు సమచారం అందించాలన్నారు. ర్యాగింగ్‌కు పాల్పడం ద్వారా విద్యా భవిష్యత్తు నాశనం అవుతుందని, ప్రతి ఒక్క విద్యార్థి గుర్తుంచుకోవాలని సూచిస్తూ, ర్యాగింగ్ అనేది విద్యార్థుల భవిష్యత్తును మాత్రమే కాకుండా సమాజంపై కూడా ప్రతికూల ప్రభావం చూపుతుందన్నారు. విద్యా సంస్థల యాజమాన్యం, అధ్యాపకులు, విద్యార్థులు పోలీసులు కలిసి పనిచేసిప్పుడే ర్యాగింగ్ సంస్కృతిని పూర్తిగా నిర్మూలించగలుతామని అన్నారు. విద్యార్థిని ఎవరైనా అవహేళన చేసిన అవమానంగా మాట్లడిన, ర్యాగింగ్ చేసిన వెంటనే డయల్ 100, హెడ్ కాన్స్టేబుల్ ఎస్పప్న సెల్ నెంబర్ : 871258 0662షీ టీమ్ మంచిరియాల్, ఎస్సై హైమ సెల్ నెంబర్ : 8712581092, ఇన్స్పెక్టర్ బెల్లంపల్లి 1 టౌన్ : 8712656559 కు సమాచారం అందించాలని, సమాచారం అందించిన వారి పేర్లు గోప్యంగా ఉంచుతామన్నారు. ఈకార్యక్రమంలో పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపాల్,సిబ్బంది, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# సంక్షేమ హాస్టళ్లలో మౌలిక సదుపాయాల కల్పించండి



నస్పూర్(జనంసాక్షి): జిల్లాలోని సంక్షేమ హాస్టళ్ల లో మౌలిక సదుపాయాలు కల్పించండి అని సోమవారం రోజున ప్రజావాణిలో భాగంగా కలెక్టర్ కార్యాలయం లో కలెక్టర్ కుమార్ దీపక్ కు యుఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి మిట్టపల్లి తిరుపతి వినతిపత్రం అందజేశాడు.జిల్లా వ్యాప్తంగా ఉన్న సంక్షేమ హాస్టళ్లలో విద్యార్థులు తీవ్రమైన ఇబ్బందులుఎదుర్కొంటున్నారని,వెంటనే సరైన చర్యలు తీసుకోవాలని కోరారు.విద్యార్థుల అభ్యాసం,ఆరోగ్యం, భవిష్యత్తు ఈ హాస్టళ్లపై ఆధారపడి ఉన్నప్పటికీ ప్రభుత్వం, అధికారులు సరైన శ్రద్ధ చూపకపోవడం వల్ల పరిస్థితి దయనీయంగా మారిందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.హాస్టళ్లలో వసతి గృహాల పరిస్థితి అద్దె భవనాల స్థాయిలో ఉందని,విద్యార్థులు నిత్యజీవితంలో కనీస సౌకర్యాలు కూడా లేక నరకయాతన అనుభవిస్తున్నారని వాపోయాడు.పాఠశాలలో ఉన్న విద్యార్థులు చదువుపై దృష్టి పెట్టాల్సిన సమయంలో,నీరు,విద్యుత్, వసతి,శానిటేషన్,ఆహారం వంటి సమస్యలతో పోరాడాల్సి వస్తోందని పేర్కొన్నారు.ప్రభుత్వం నిర్ణయించిన హాస్టల్ మెనూను అమలు చేయడంలో నిర్వాహకులు పూర్తిగా నిర్లక్ష్యం వహిస్తున్నారని తెలిపారు.విద్యార్థులకు సరైన పౌష్టికాహారం అందడం లేదని దాంతో వారి ఆరోగ్యం దెబ్బతింటోందని అన్నారు.సంక్షేమ హాస్టళ్లలో మౌలిక సదుపాయాలు క్రమం తప్పకుండా పర్యవేక్షణ జరిపి, లోపాలు సరిదిద్దే చర్యలు తీసుకోవాలని కోరాడు.

# గుడుంబా తరలిస్తున్న వ్యక్తులపై కేసు



బెల్లంపల్లి, ఆగష్టు 25, (జనంసాక్షి)బెల్లంపల్లి నియోజకవర్గం నెన్నెల మండలంలో గుడుంబా తయారు చేసి విక్రయిస్తున్న ముగ్గురు వ్యక్తులను పట్టుకొని కేసు నమోదు చేసినట్లు నెన్నెల ఎస్సై కే ప్రసాద్ తెలిపారు. నెన్నెల పోలీస్ స్టేషన్ పరిధిలో ప్రభుత్వ నిషేధిత గుడుంబాను అక్రమంగా తయారు చేసి చుట్టుపక్కల గ్రామాల్లో విక్రయిస్తున్న పొల్తె వెంకట్ నాయక్, జాటోత్ శ్రీనివాస్, దరావత్ స్వప్న అనే వ్యక్తులపై కేసు నమోదు చేసి రెండు మోటార్ సైకిళ్లను స్వాధీనం చేసుకున్నమన్నారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలో గుడుంబా, నాటుసారా తయారు చేసినా, రవాణా చేసినా, విక్రయించినా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. నాటుసారా, గుడుంబా వల్ల ప్రజల ఆరోగ్యం దెబ్బతిని అనారోగ్యం బారిన పడి అకాల మృత్యువాత పడుతున్నారని, గుడుంబా నాటుసారా పేదల జీవితాలు ఆగం అవుతున్నాయని, ఇంటి పెద్దదిక్కును కోల్పోయి వారి జీవితాలు రోడ్డున పడుతున్నాయనిఅన్నారు.ప్రజలఆరోగ్యందృష్ట్యాగుడుంబా,నాటుసారాపై మోపుతున్నామని అన్నారు.

# కబ్జాకు గురైన ఇండ్ల స్థలాలను అర్హులకు అందించాలి



బెల్లంపల్లి, ఆగష్టు 25, (జనంసాక్షి)కబ్జాకు గురైన ఇందిరమ్మ ఇళ్ల స్థలాలను స్వాధీనం చేసుకొని అర్హులకు అందించాలని బీజేపీ పట్టణాధ్యక్షురాలు దార కళ్యాణి సోమవారం బెల్లంపల్లి సబ్ కలెక్టర్ మనోజ్ కు వినతిపత్రాన్ని అందజేశారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ గతంలో 2007 నుండి 2014 కాలంలో బెల్లంపల్లి పట్టణ (అర్బన్) కి సొంత స్థలం లేని పేద ప్రజలకు ఇందిరమ్మ ఇల్లు కేటాయించారని, లబ్ధిదారులకు బెల్లంపల్లి పోలీస్ హెడ్ క్వార్టర్ పక్కన గల ఎల్లమ్మగుడి పక్కన లే అవుట్ కు సంబంధించిన 170పిపి లో బెల్లంపల్లి పట్టణ ప్రాంతంలోని 34 వార్డుల్లో ఉన్న పేద ప్రజలకు అప్పటి ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్లు కేటాయించిందన్నారు. అస్థలంలో కొంతమంది ఇల్లు కట్టుకున్నారని, మరికొంతమంది కట్టుకోలేదన్నారు. కట్టుకున్న వారి ఇళ్లను కొంతమంది గుర్తు తెలియని వ్యక్తులు కూలగొట్టారని, అది తెలిసిన లబ్ధిదారులు ఎమ్మార్వో, గ్రామపంచాయతీ కార్యాలయంలో పిర్యాదు చేసినా సంబంధిత అధికారులు పట్టించుకోలేదని అన్నారు. ఇందిరమ్మ ఇళ్లను కబ్జాచేసిన వ్యక్తులు, అర్హులైన వ్యక్తులది కాదని బెదిరిస్తున్నారన్నారు. కబ్జాకు గురైన ఇందిరమ్మ ఇళ్లపై విచారణ చేపట్టి కబ్జాదారులపై కఠినచర్యలు తీసుకోవాలని ఆమె డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మహిళా మోర్చా ప్రధాన కార్యదర్శి గోమాస కమల, పట్టణ కోశాధికారి సంతోష్ అగర్వాల్, సీనియర్ నాయకులు జిడుల రాములు, కోదాటి కళావతి, చింతకింది లావణ్య, షేక్ గౌస్ బాబా, బాధితులు, వారి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# సుధాకర్ రెడ్డికి ఘన నివాళులు




బెల్లంపల్లి, ఆగష్టు 25, (జనంసాక్షి)సిపిఐ మాజీ ప్రధాన కార్యదర్శి సురవరం సుధాకర్ రెడ్డికి సోమవారం సిపిఐ శ్రేణులు ఘన నివాళులు అర్పించాయి. బెల్లంపల్లి నియోజకవర్గం తాండూర్ మండల కేంద్రంలోని భగత్ సింగ్ భవన్ లో సురవరం సుధాకర్ రెడ్డి చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. ఈసందర్భంగా సిపిఐ తాండూర్ మండల కార్యదర్శి కొండు బానేష్ మాట్లాడుతూ సుధాకర్ రెడ్డి మరణం సిపిఐ పార్టీకి తీరని నష్టం అని అన్నారు. సుధాకర్ రెడ్డి గొప్ప కమ్యూనిస్ట్ నాయకుడని కొనియాడారు. జాతీయ, అంతర్జాతీయ రాజకీయ పరిస్థితులను, సవాళ్లను ముందే గమనించి పార్టీ శ్రేణులను సమరశీల పోరాటాల వైపు నడిపిన గొప్ప దార్శనీకుడు అని, భారత విప్లవోద్యమానికి పరుగులు పెట్టించిన నాయకుడని ఆయన పోరాట పటిమను మననం చేసుకున్నారు. ఈకార్యక్రమంలో గోలేటి బ్రాంచ్ ఏఐటీయూసీ ఉపాధ్యక్షుడు బయ్య మొగిలి, సిపిఐ తాండూర్ మండల ఆర్గనైజింగ్ సెక్రటరీ వాసాల నాగరాజు, నాయకులు పట్టి శంకర్, కొండు సాయికుమార్, కుర్సింగ తిరుపతి, కంబాల చందు, కంబాల రాజయ్య, ఇందారపు పోశం, ముత్తె శంకర్, కొండు గోగర్ల దుర్గయ్య, రాగుల సాయిరాం, నసీరుద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రకృతి సంపదను పరిరక్షించాలి

## డివైఎఫ్ఐ జిల్లా నాయకులు మాటూరి సతీష్



రేగొండ, ఆగష్టు 25( జనం సాక్షి) :ప్రకృతి సంపదను ప్రతీ ఒక్కరు బాధ్యతగా కాపాడాలని డివైఎఫ్ఐ జిల్లా నాయకులు మాటూరు సతీష్ డిమాండ్ చేశారు.సోమవారం ఆయన ఓ ప్రకటనలో మాట్లాడుతూ మం డల ంలోనిభాగిర్తిపేట, దుం పిల్లపల్లి, గూడే పల్లి, గ్రామ శివారులో ఉన్న గుట్టల ను కొందరు అక్రమంగా మట్టిని తరలిస్తూ గుట్టల ఆనవాళ్లు లేకుండా చేస్తున్నారన్నారు.ప్రకృతి అందించిన సహజ సంపాదనను దోచుకుంటున్నారని, గుట్టలను బ్లాస్టింగ్ చేస్తూ చదును చేస్తూ, అందులో వచ్చే మట్టిని అమ్ముకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.గుట్టలను అక్రమంగా పట్టాలు చేసుకుని, అక్రమించుకొని సహజ సంపదకు నష్టం వాటిల్లి విధంగా చేస్తున్నా ప్రభుత్వము రెవెన్యూ, మైనింగ్, అధికారులు కనీసం స్పందించి చర్యలు తీసుకోకపోవడంలో అంతర్యం ఏంటని ప్రశ్నించారు. సదరు ప్రభుత్వాధికారులకు చిత్తశుద్ధి ఉంటే ప్రభుత్వ భూమికి హద్దులను ఏర్పాటు చేసి,అసైన్డ్ భూమిని కొంతమంది భూస్వాములు పట్టా చేసుకున్న దానిపై విచారణ జరపాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సుమన్,రాజేష్ పాల్గొన్నారు.

# ప్రజా సమస్యలు పరిష్కరించాలి

## తాహసిల్దార్ కు వినతి పత్రం అందజేసిన బిజెపి నాయకులు



స్టేషన్ ఘన్పూర్, ఆగష్టు 25 ( జనం సాక్షి ) :చిల్పూర్ మండలంలోని వివిధ ప్రజా సమస్యల పరిష్కరించాలని కోరుతూ బిజెపి చిల్పూర్ మండల అధ్యక్షుడు గంటె ఉపేందర్ యాదవ్ ఆధ్వర్యంలో చిల్పూర్ మండల కేంద్రంలోని తహసీల్దార్ కి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిలుగా బిజెపిరాష్ట్ర కౌన్సిల్ సభ్యులు పెరుమాళ్ళ వెంకటేశ్వర్లు పాల్గొన్ని మాట్లాడుతూ చిల్పూర్ మండ ల కేంద్రంలో ప్రభుత్వకార్యాలయాలకు శాశ్వత భవనా లు నిర్మించాలని రాజవరంలోని కస్తూర్బాగాంధీ బాలిక ల విద్యాలయం కు రక్షణ గా సీసీ కెమెరా లు,సెంట్రల్ లైటింగ్,ప్రహరి గోడ నిర్మాణం చేయాలని, నష్కల్ నుండి ఉప్పుగల్ గ్రామాల మధ్య ఆకేరు వాగుపై బ్రిడ్జి నిర్మాణం చేయాలని అన్నారు. చిల్పూర్ మండల రోడ్ల విస్తరణ చేయాలని, మండల కేంద్రానికి హన్మకొండ నుండి తరిగొప్పుల వెళ్లే బస్సులు తాసిల్దార్ ఆఫీస్ ముందు నుండి వెళ్లే విదంగా అధికారులు చెర్యలు తీసుకోవాలి అని కోరడం జరిగింది.ఈ కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షుడు గంటె ఉపేందర్ యాదవ్, జిల్లా అధికార ప్రతినిధి తోకల సంపత్ రెడ్డి,గుగులోత్ మధు నాయక్, జిల్లా ఓబీసీ అధ్యక్షులు బాల్నే శ్రీనివా స్ గౌడ్, జిల్లా కార్యవర్గ సభ్యులు పెండ్యాల దిలీప్ కుమార్,సోషల్ మీడియా కో కన్వీనర్ ముక్కెర రమేష్ యాదవ్,జిల్లానాయకుడు జక్కుల లింగయ్యయాదవ్, వెలిశాల శ్రీనివాస్, పొలాబోయిన జోగులు, ఊరడి రాజు ముదిరాజ్, కందుకూరి రజినీకార్, కట్ల అనిల్ కుమార్ ముదిరాజ్, దోరం శ్రీనివాస్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# మెడికల్ షాపులపై డ్రగ్స్ ఇన్స్పెక్టర్ ఆకస్మిక తనిఖీ



భీమదేవరపల్లి:ఆగస్టు25(జనం సాక్షి) పలు మెడికల్ షాపులపై హనుమకొండ జిల్లా డ్రగ్స్ ఇన్స్పెక్టర్ కిరణ్ కుమార్ ఆకస్మిక తనిఖీలు చేశారు.సోమవారం నాడు భీమదేవరపల్లి మండలం ముల్కనూర్ గ్రామంలో పలు మెడికల్ షాపుల పై తనిఖీలు నిర్వహించారు. తనిఖీలో కొన్ని మెడికల్ షాపుల్లో గడువు ముగిసిన మందులు దొరకగా,మరికొన్ని చోట్ల బిల్లులు,లైసెన్స్ పత్రాలు సక్రమంగా లేవని గుర్తించారు.డ్రగ్స్ అండ్ కాస్మోటిక్స్ యాక్ట్ 1940 ప్రకారం షాపులు నిబంధనలు పాటిస్తున్నాయా లేదా అనేది పరిశీలించారు.ఈ తనిఖీల్లో మొత్తం 6 మెడికల్ షాపులు పరిశీలించగా,వాటిలో కొన్ని షాపుల్లో ఎంటిపి కిట్ల (గర్భస్రావానికి ఉపయోగించే మందులు)ను అనధికా రికంగా విక్రయిస్తున్నట్లు గుర్తించారు. వైద్యుల ప్రిస్క్రిప్షన్ లేకుండా మందులు అమ్మడం,హెచ్ వాన్ షెడ్యూల్ రిజిస్టర్లను సక్రమంగా నిర్వహించకపోవడం వంటి ఉల్లంఘనలు బయట పడ్డాయి.ఈ ఘటనపై సంబంధిత ఆరు మెడికల్ షాప్ యజమానులపై కేసులు నమోదు చేయగా, ఒకరి మెడికల్ షాప్ లైసెన్స్ రద్దు చేసినట్లు తెలిపారు.సేకరించిన నమూనాలను పరీక్షల కోసం పంపించారు.ఈ సందర్భంగాడ్రగ్స్ ఇన్స్పెక్టర్ కిరణ్ కుమార్ మాట్లాడుతూ,ఎంటిపి కిట్ల విక్రయంలో నిర్లక్ష్యం ప్రజల ఆరోగ్యానికి ముప్పు కలిగించగలదు.డ్రగ్స్ అండ్ కాస్మోటిక్స్ చట్టం 1940, 1945 ప్రకారం నిబంధనలు ఉల్లంఘించిన వారిపై కఠిన చర్యలు తప్పవు అని హెచ్చరించారు.తనిఖీలతో స్థానిక మెడికల్ షాప్ యజమానులు అప్రమత్తమయ్యారు.

# ఉత్తమ ఉద్యోగికి ఘనంగా సత్కారం



చిట్యాల ఆగస్టు 25 (జనంసాక్షి) మండల కేంద్రంలోని సివిల్ సప్లై గోదాం ఇంచార్జ్ గంగాధర్ రాజు కు హనుమకొండకు బదిలీ అయ్యారు .సోమవారం హమాలీలు శాలువాతో సత్కరించి ఘనంగా వీడ్కోలు తెలిపారు. ఇటీవల గంగాధర్ రాజు కు ఉత్తమ ఉద్యోగిగా కలెక్టర్, ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు చేతులమీదుగా అవార్డు అందుకున్నారు. గత ఎనిమిది సంవత్సరాలుగా చిట్యాల మండల కేంద్రంలోని సివిల్ సప్లై గోదాం ఇన్చార్జిగా పదవి బాధ్యతలు స్వీకరించి ఉత్తమ సేవలు అందించి హమాలి కార్మికుల, గ్రామస్తుల మన్ననలు పొంది 176 రేషన్ షాపులకి 7 మండలాలకు సకాలంలో బియ్యం సరఫరా చేసి అవార్డు అందుకున్నారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో హమాలీలు సరిగొమ్ముల సురేష్, బండారి మధుకర్, కట్కూరి కుమార్, శీలపాక నాగరాజు, గుర్రం నాగేంద్రబాబు, ముత్యాల మొగిలి ,కట్కూరి హరీష్, ఆరెపల్లి వినోద తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ప్రభుత్వం హామీలను నెరవేర్చాలి

## ప్రజా సమస్యలపై ప్రశ్నించిన బిజెపి నాయకులు



సారంగాపూర్,ఆగస్టు25(జనం సాక్షి) నిర్మల్ జిల్లా నియోజకవర్గ శాసనసభ్యులు ఏలేటి మహేశ్వర్ రెడ్డి ఆదేశానుసారం బిజెపి నాయకులు ప్రజల సమస్యలపై ప్రభుత్వానికి వినతి పత్రం ద్వారా తాసిల్దార్ శ్రీదేవి మేడంకు సోమవారం అందజేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ రైతుల రుణమాఫీ, ముంపు గురైన పంటలకు నష్టపరిహారం అందేలా చూడాలని, కొత్త పెన్షన్లు మరియు పెన్షన్ల పెంపుపై, భూ భారతి సమస్యలు,ప్రభుత్వ ఇందిరమ్మ ఇండ్లు అర్హులను గుర్తించి ఇవ్వాలని వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షులు కాల్వ నరేష్, వడ్డీ రాజేందర్, మంతెన గంగారెడ్డి, చంద్ర ప్రకాష్ గౌడ్, చెన్న రాజేశ్వర్, కోరిపల్లి రాజేశ్వర్ రెడ్డి, కరుణాసాగర్ రెడ్డి, వీరయ్య, శ్రావణ్ కుమార్, ఎడ్డండీ రాజు,రాథోడ్ నారాయణ, ప్రకాష్, వినోద్, శేఖర్, ఇప్ప శ్రీకాంత్, శ్రీకాంత్, నరసయ్య, శివరాం,రాజేందర్ సురేష్ ,మండల కమిటీ కార్యవర్గ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు...

# మట్టి గణపతి నే పూజించాలి

## కోటగిరి గోపీ

నిర్మల్ బ్యూరో, ఆగస్టు25,(జనంసాక్షి) వినాయకుడు అంటేనే ప్రకృతి అని అఖిలభారత అయ్యప్ప దీక్ష ప్రచార నిర్మల్ శాఖ అధ్యక్షుడు కోటగిరి గోపి, మేధ మోరల్ పాఠశాల ప్రిన్సిపాల్ శారద అన్నారు. సోమవారం జిల్లా కేంద్రంలోని మంజులాపూర్ లో గల మేధ మోడల్ పాఠశాలలోని విద్యార్థులకు మట్టి గణపతి యొక్క ప్రాముఖ్యతను తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. మట్టి గణపతిని పూజించడం ద్వారా అనేక యాగాల ఫలితాలు పొందుతారన్నారు. కాబట్టి ప్రతి ఒక్కరూ మట్టి గణపతిని పూజించి ,పర్యావరణ పరిరక్షణలో భాగస్వా ములు కావాలన్నారు. ప్రతి విద్యార్థి మట్టి గణపతి యొక్క ప్రాముఖ్యతను తెలుసుకోవాలన్నారు. రంగులు, రసాయనాలు , మెరుపులు లేని అందమైన విగ్రహాలు నీటి వనరులకు , పర్యావ రణానికి హాని కలిగించవని తెలిపారు. ప్లాస్టిక్ పారిస్ గణప తులతో వాతావరణం కలుషితమవుతుందని వివరించారు. ఈ కార్యక్రమంలోపాఠశాలఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు



# రుద్రారం లో అంగన్వాడీ భవనానికి భూమి పూజ

## మండల కాంగ్రెస్ అధ్యక్షులు బడితేల రాజయ్య



మల్హర్, ఆగష్టు 25(జనంసాక్షి)భూపాలపల్లి జిల్లా మాలహర్ రావు మండలం లోని రుద్రారం గ్రామంలో తెలంగాణ రాష్ట్ర పరిశ్రమలు,ఐటీశాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు ఆదేశాల మేరకు రుద్రారం లో అంగన్వాడి కేంద్రానికి సిఆర్ఆర్ నిధుల కింద 12 లక్షల రూపాయలు మంజూరు చేసిన మంత్రి శ్రీధర్ బాబుకు కృతజ్ఞతలు తెలిపారు. సోమవారం రోజు రుద్రారం గ్రామంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బడితేల రాజయ్య ఆధ్వర్యంలో అంగన్వాడీ కేంద్రానికి ముగ్గు పోయడం జరిగినది అని తెలిపారు.ఈ కార్యక్రమం లో కాంగ్రెస్ పార్టీ రుద్రారం గ్రామ శాఖ అధ్యక్షులు చంద్రగిరి సంపత్, పిఎసిఎస్ డైరెక్టర్ సంగెం రమేష్,మాజీ వార్డ్ మెంబర్ మూడెత్తుల రమేష్, టేకం బుచ్చయ్య,ఎస్ సిసి ఎల్ అధ్యక్షులు సీనియర్ నాయకులు చంద్రగిరి అశోక్,దుదిల్ల సత్యం, పోల్ తిరుపతి, రమేష్ కొమ్మెర, ఎస్టి సివిల్ అధ్యక్షులు స్వభావట్ కిషన్, గాదె రామ్,కొమ్మర స్వామి, చంద్రగిరి రామయ్య,కుచన సమ్మ య్య, మంచినీల్ల సమ్మయ్య,బుర్ర సమ్మయ్య, మంచినీళ్ల రవి, టేకం సమ్మయ్య, కాంగ్రెస్ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

# మానవజాతి మనుగడకు మొక్కలను పెంచుకోవాలి

- ఏరియా జిఎం ఏనుగు రాజేశ్వర్ రెడ్డి



**భూపాలపల్లి, ఆగస్టు 25 (జనంసాక్షి):** తెలంగాణ 76 వ వనమహోత్సవం కార్యక్రమంలో భాగంగా జెడ్ పి హెచ్ ఎస్ జంగేడు హై స్కూల్ లో మొక్కలు నాటే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భూపాలపల్లి ఏరియా జనరల్ మేనేజర్ ఏనుగు రాజేశ్వర్ రెడ్డి ముఖ్య అతిథి గా హాజరై మొక్కను నాటి నీరు పోయడం జరిగింది. జియం మాట్లాడుతూ జడ్.పి.హెచ్.ఎస్ స్కూల్ వాతావరణం చాలా బాగుంది అని, స్కూల్లో సమస్యలు ఉన్నాయని ప్రిన్సిపాల్ తెలియజేశారని, నావల్ల అయ్యే వాటిని తప్పకుండా చేస్తారని, కొమటికుంట, చెరువు బ్యాక్ వాటర్ , ను మట్టితో నింపి వేసవి కాలం లోపాల మీకు క్రీడా ప్రాంగణంగా తయారు చేయడానికి కృషి చేస్తానని విద్యార్థులకు హామీ ఇచ్చారు. భూపాలపల్లి ఏరియాలో చాలా భూభాగంలో పచ్చదనం కనబడేలా వృక్షసంపధను వృద్ధి చేసేందుకు కొన్ని లక్షల మొక్కలు నాటమని చెప్పడం జరిగింధి. హరితహారం లో చాలా కార్యక్రమాలు నిర్వహించమన్నారు. మానవ జాతిని మనుగడకు మొక్క లను పెంపొందించుకోవలసిన భాద్యత మనందరిదని పేర్కొన్నారు. మొక్కలు. పచ్చదనాన్ని పెంచేందుకు ప్రతిఒక్కరు చేయూతనివ్వాలని, కేవలం మొక్కలు నాటడమే కాకుండా నాటిన ప్రతిమొక్కను కాపాడుకోవలసిన భాద్యత కూడా మనదే అని వారు చెప్పడం జరిగింధి. ప్రజలంధరూ అధికసంఖ్యలో మొక్కలు నాటి వాటిని కన్నా బిడ్డలవలె చూసుకోవడం మన బాద్యత అని జి యం కోరడం జరిగింధి. నిడనీచ్చే చెట్లతో పాటు పండ్లనిచ్చే చెట్లను అధిక సంఖ్యలో పెంచ డంవలన అడవులను వదిలి జనవాసాలలోకి వస్తున్న కోతుల బెడద కూడా కొంత వరకు తగ్గుమొఖం పట్టవచ్చునని జియం తెలిపారు . ఈ కార్యక్రమంలో ఏరి యా ఎన్విరాన్మెంట్ అధికారి, పి పోషమల్లు, సంక్షేమ అధికారి, శ్రావణ్ కుమార్, ఫారెస్ట్ అధికారి, రాహుల్, స్కూల్ ప్రిన్సిపల్ ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు పంపిణీ చేసిన మాజీ ఎంపీపీ కేతిడి



**చెన్నారావుపేట, ఆగస్టు 25 (జనంసాక్షి):** బాధితుడికి సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును చెన్నారావుపేట మాజీ ఎంపీపీ కేతిడి వీరారెడ్డి పంపిణీ చేశారు. మండలంలోని జల్లి గ్రామానికి చెందిన మహమ్మద్ జానుమియా కు నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి సహకారంతో సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు రూ. 14 వేలు మంజూరయింది. ఆ చెక్కును నర్సంపేట నియోజకవర్గ నాయకులు, చెన్నారావుపేట మాజీ ఎంపీపీ కేతిడి వీరారెడ్డి బాధితుడికి సోమవారం అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ గ్రామ అధ్యక్షులు బాధవత్ బాలు నాయక్, సీనియర్ నాయకులు అంబాల రవి, మైనారిటీ అధ్యక్షులు రఫీ, యాకుబ్ పాషా, జరుపుల ప్రవీణ్, బిట్ల శ్రీనివాస్, రవీందర్, కుమార్, మాచర్ల చెన్నమల్లు, కొంకాల బాబు, అబ్దుల్, కస్తూరి వీరన్న, పాల్గొన్నారు.

# ఏకోపాధ్యాయ పాఠశాలకు న్యాయం చేయాలి

- టీఎస్ యుటిఎఫ్ మండలశాఖ ప్రధాన కార్యదర్శి గడ్డం శ్రీనివాస్
- డిప్యూటేషన్ విషయంలో ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్న ఎంఈఓ

**మంగపేట ఆగస్ట్ 25(జనంసాక్షి):** మండలంలోని విద్యాశాఖ పూర్తిగా కుంటుపడుతుందని టీఎస్ యుటిఎఫ్ మండలశాఖ ప్రధాన కార్యదర్శి గడ్డం శ్రీనివాస్ ఒక ప్రకటనలో ఆరోపించారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం 2025-26 విద్యా సంవత్సరానికి గాను జూన్ మాసంలో సర్దుబాటుకు ఉపాధ్యాయుల, విద్యార్థులు రేషియో పద్ధతికి అనుగుణంగా రాష్ట్ర ప్రభుత్వం డిప్యూటేషన్ జీవో ను విడుదల చేయగా మంగపేట మండలంలో గత జూలై నెలలో డిప్యూటేషన్ అనే అంశం పైన ఉపాధ్యాయ సంఘాల సమన్వయ సమావేశంలో నిర్ణయం తీసుకోవడం జరిగిందని. అట్టి సెలక్షన్ లిస్టును డీఈవో కార్యాలయానికి పంపగా వారు ఫైనల్ లిస్టు పంపి 30 రోజులు గడుస్తున్నప్పటికీ ఎంపీపీఎస్ రేగులగూడెం పాఠశాలలో 36 మంది విద్యార్థులు ఉండగా ఒకే ఒక్క ఉపాధ్యాయుడితో విద్యాబోధన నిర్వహించడం జరుగుతుంది అని వారు అన్నారు. గత జూలై నెలలో ఉపా ధ్యాయ సంఘాల సమావేశంలో తీసుకున్న నిర్ణయానికి వ్యతిరే కంగా, తన స్వార్థపూరి తంగా మండల విద్యాశాఖ అధికారి తనఇష్టానుసారంగా వ్యవహరిస్తూ కొంత మంది ఉపాధ్యాయుల పైన కక్షపూ రితంగా డిప్యూ టేషన్లు పంపించి, కొంత మందిని పంపిం చకపోవడంతో మండలంలో పాఠశాల విద్యార్థినీ, విద్యా ర్థులకు అన్యాయం జరుగుతుందని ఈ విషయంపై విద్యా శాఖ ఉన్నతాధికారులు పూర్తి గా పరిశీలన చేసి ముఖ్యంగా ఏకోపాధ్యాయ పాఠశాలలకు న్యాయం చేయాలని కోరారు. కార్యక్రమంలో టీఎస్ యుటిఎఫ్ మండల నాయకులు పాల్గొన్నారు.



## రేషన్ డీలర్ల సమస్యలు పరిష్కరించాలని వినతి పత్రం




**దస్తూరాబాద్,ఆగస్టు 25 (జనంసాక్షి):** తమ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ మండలంలోని రేషన్ డీలర్లు సోమవారం తహసీల్దార్ బత్తుల విశ్వంబర్‌కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పెండింగ్ లో ఉన్న కమీషన్ బిల్లు వెంటనే విడుదల అయ్యేలా చర్యలు తీసుకోవాలని కోరారు.గత కొద్ది నెలలుగా కమిషన్ డబ్బులు రాక పోవడంతో తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని ఆవేదన వ్యక్తం చేశారు.ఉన్నతాధికారులకు నివేదిక అందించి త్వరగా సమస్య పరిష్కారమయ్యేలా చూడాలని కోరారు.

## రేషన్ డీలర్ల కమిషన్ విడుదల చెయ్యాలి

- డీలర్ల మండల అధ్యక్షులు బూడిద సురేష్



**మల్హర్, ఆగస్టు26 (జనంసాక్షి):** భూపాలపల్లి జిల్లా మాలహర్ రావు రేషన్ డీలర్ల మండల అధ్యక్షులు బూడిద సురేష్ ఆధ్వర్యంలో రేషన్ డీలర్లకు కు సంబందించిన కమిషన్ ఐదు నెలల నుంచి ప్రభుత్వం పెండింగ్‌లో పెట్టి చెల్లించక పోవటంతో సోమవారం రోజున తహసీల్దార్ కార్యాలయంలో డిప్యూటీ తహసీల్దార్ శ్రీనివాస్ కు రేషన్ డీలర్లు వినతిపత్రం ఇచ్చారు. ప్రభుత్వం వెంటనే రేషన్ డీలర్ల ఐదు నెలల కమిషన్ వెంటనే చెల్లించాలి అని కోరారు. ఐదు నెలల నుంచి కమిషన్ రాకపోవడంతో రేషన్ డీలర్లు ఆర్థిక ఇబ్బందులు పడుచున్నారని రేషన్ డీలర్లు ప్రభుత్వన్ని కోరారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి జంబోజు రమణయ్య,రేషన్ డీలర్లు,రేపాలా ధనుంజే యులు, శంకర్,జైపాల్ పాల్గొన్నారు.

## జిల్లా పదవులు వచ్చిన వారికి సన్మాన కార్యక్రమం



**భూపాలపల్లి, ఆగస్టు 25 (జనంసాక్షి):** జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని స్థానిక బి.ఎం.ఎస్ కార్యాలయంలో బిజెపి జిల్లా నూతన పదవులు వచ్చిన సందర్భంగా సన్మాన కార్యక్రమం స్థానిక బిజెపి నాయకులు ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా హర్షం వ్యక్తం చేసిన బిజెపి స్థానిక నాయకులు జిల్లా పార్టీలో ప్రముఖ పదవులు వచ్చినందుకు శుభాకాంక్షలు తెలియజేసిన బిజెపి నేతలు నూతనంగా బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శిగా ఎన్నికైన దొంగల రాజేందర్ మరియు నూతనంగా ఎన్నికైన బిజెపి జిల్లా మీడియా కన్వీనర్ ఊరటి మునెందర్, రూరల్ మండల అధ్యక్షుడు పులి గుజ్జరాజు కు భూపాలపల్లి స్థానిక బిజెపి నాయకులు బి.ఎం.ఎస్ కార్యాలయంలో ఘనంగా పూల పుష్పం ఇచ్చి శాలువాలతో సన్మానించడం జరిగింది. స్వీట్స్ పంపిణీ చేసుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో భట్టు రవి, కంబాల రాజయ్య, కంచం నరసింహమూర్తి, అజ్మీర రాజు నాయక్,జంజాల సురేష్,తుమ్మేటి దామోదర్, బాణాల మధు,ఆవుల సంతోష్,తాండ్ర హరీష్,తోట్ల స్వామి,సిలోజు సాగర చారి తదితరులు పాల్గొన్నారు.

## నేడు మట్టి గణపతుల పంపిణీ




**బెల్లంపల్లి, ఆగస్టు 25, (జనంసాక్షి):** బెల్లంపల్లి పట్టణంలో మంగళవారం జనహిత సేవా సమితి ఆధ్వర్యంలో మంగళవారం మట్టి గణపతులను దాతల సహకారంతో పంపిణీ చేయనున్నట్లు జనహిత సేవా సమితి అధ్యక్షుడు ఆడెపు సతీష్ తెలిపారు. బెల్లంపల్లి పట్టణ, పరిసర ప్రాంత ప్రజల కోసం, పర్యావరణ పరిరక్షణ కోసం ప్రతి ఏటా పంపిణీ చేసినట్లే ఈఏడాది కూడా పంపిణీ చేయనున్నామని తెలిపారు. ఇప్పటి వరకు ఎనిమిది సంవత్సరాలుగా అందించామని ఈఏడాదితో తొమ్మిదోసారి 801 మట్టి గణపతులను పంపిణీ చేయనున్నామని తెలిపారు. బెల్లంపల్లి కాంటా చౌరస్తా వద్ద సాయంత్రం 4 గంటలకు పంపిణీ చేస్తామని, ఈఅవకాశాన్ని ప్రజలందరూ సద్వినియోగం చేసుకొని మట్టి గణపతులను పూజించి, పర్యావరణ పరిరక్షణ పాటు పడాలని పిలుపునిచ్చారు.

## సివిల్ సప్లై ఎంఎల్ఎస్ పాయింట్ ఇన్చార్జిగా ప్రేమ్ కుమార్



**చిట్యాల ఆగస్టు 25(జనంసాక్షి):** సివిల్ సప్లై ఎంఎల్ ఎస్ పాయింట్ ఇన్చార్జిగా బందెల ప్రేమ్ కుమార్ సోమవారం బాధ్య తలు స్వీకరించారు. గతంలో ఇక్కడ పనిచేసిన గంగా ధరి రాజు అసిస్టెంట్ జనరల్ గా బదిలీపై హన్మకొండకు వెళ్లారు. కాగా మండల కేంద్రంలోని ఎమ్మార్వో కార్యాలయంలో జూనియర్ అసిస్టెంట్ గా పని చేసిన బందెల ప్రేమ్ కుమార్ ఎం ఎల్ ఎస్ పాయింట్, ఎల్ పీజీ అవుట్ లెట్ చిట్యాల గోదాం ఇన్చార్జిగా బాధ్యతలు స్వీకరించారు. కాగా నూతనంగా బాధ్యతలు స్వీకరించిన ప్రేమ్ కుమార్ ను హమాలీలు శాలువాతో సత్కరించారు.

## నిరుపేద కుటుంబానికి చేయూత



**ఖానాపూర్ ఆగస్టు 25 (జనంసాక్షి):** రాజీవ్ కాలనీలో ఇటీవల మృతి చెంది న కిషోర్ సింగ్ కుటుంబానికి నిత్యవసర సరుకులతో పాటు నగదు ఆర్థిక సహాయాన్ని మాజీ మున్సిపల్ చైర్మన్ రాజురా సత్యం అందజేశారు. సోమవారం ఈ సందర్భంగా ఆయన మృతుని కుటుం బాన్ని ఓదార్చి మనోధైర్యాన్ని ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కేఎన్ఆర్ కళాశాల ప్రిన్సిపల్ రవి కుమార్, సిబ్బంది కమల్ రాజ్, పోశెట్టి, కాలనీవాసులు ఆనంద్, తదితరులు ఉన్నారు.

## ఫోటోగ్రాఫర్ కమలాకర్ కు సన్మానం



**రేగొండ,ఆగస్టు 25(జనంసాక్షి):** మండల ఫోటోగ్రాఫర్స్ సంఘం కోశాధికారిగా ఉన్న బండి కమలాకర్ గౌడ్ ను ఫోటో గ్రాఫర్స్ రాష్ట్ర అధ్యక్షులు హుస్సేన్, రాష్ట్ర ఫోటోగ్రాఫర్స్ కోశాధికారి భీమిడి మాధవరెడ్డి సన్మానం చేశారు.సోమవారం జిల్లా కేంద్రం లో నూతన కమిటీ ప్రమాణ స్వీకారం జరగగా ఈ క్రమంలోనే రేగొండ మండల ఫోటో గ్రాఫర్స్ కోశాధికారిగా పని చేస్తున్న బండి కమలాకర్ గౌడ్ కమిటీ కృషికి చేసిన సేవలను గుర్తించి రాష్ట్ర కమిటీ కమలాకర్ ను శాలువాతో సన్మానించి పురస్కారం అందజేసింది.ఈ కార్యక్రమంలో రేగొండ మండల ఫోటోగ్రాఫర్ అధ్యక్షులు జంబుల రఘుపతి, జిల్లా కోశాధికారి ఎల్లండి రాకేష్, జిల్లా కార్యవర్గ సభ్యులు జోరు సుదర్శన్, మోరె మొగిలి, ప్రధాన కార్యదర్శి గుగులోతు రాజేందర్ నాయక్, ఉపాధ్యక్షులు సింగరి సతీష్, కుటుంబ భరోసా అధ్యక్షులు మల్లెబోయిన స్వామి, మండల ఫోటోగ్రాఫర్స్ చుక్క ప్రశాంత్, పల్లెబోయిన వెంకటేష్, సామల సురేందర్, మైస బదుషా, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## టెక్స్టైల్ పార్కుకు బస్ సర్వీస్ ప్రారంభం



**పరకాల, ఆగస్టు 25 (జనంసాక్షి):** కాకతీయ మెగా టెక్స్టైల్ పార్క్ నుండి వరంగల్ బస్టాండ్ ,వరంగల్ బస్టాండ్ నుండి కాకతీయ మెగా టెక్స్టైల్ పార్క్ వరకు ఆర్టీసీ బస్సు సేవలను వరంగల్ జిల్లా కలెక్టర్ సత్య శారద తో కలిసి పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి జెండా ఊపి ప్రారంభించారు. సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ వయా ఊకల్ హవేలీ, కోనేమాకుల,ధర్మారం,జాన్ పీర్, వరంగల్ బస్టాండ్ మీదుగా వెళ్తుందని అన్నారు.టెక్స్టైల్ పార్క్లో పనిచేస్తున్న కార్మికులు, సిబ్బందితో పాటు సమీప గ్రామ ప్రజలకు బస్ సర్వీస్ ఎంతో ఉపయోగకరంగా ఉంటుంది అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం మహిళల సంక్షేమానికి కృషి చేస్తున్నదని, ఉచిత బస్సు సర్వీస్ ను సద్వినియోగం చేసుకోవాలన్నారు.ప్రయాణ సౌకర్యాలు మెరుగుపడితేనే పరిశ్రమల అభివృద్ధి వేగవంతమవు తుం ది అన్నారు. ఇండస్ట్రీ విజయవంతం కావాలంటే ప్రతి ఒక్కరూ సహకరించాలన్నారు.ప్రజా అవసరాల మేరకు రవాణా శాఖతో చర్చించి బస్ సర్వీస్ ఏర్పాటు చేస్తామని,భవిష్యత్తులో మరిన్ని మార్గాల్లో కొత్త బస్సులను అందించే దిశగా కృషి చేస్తామని అన్నారు.

## మర్యాద పూర్వకంగా కలిసిన

### బోథ్ ప్రాంత రైతులు



**నేరడిగొండ ఆగస్టు25(జనంసాక్షి):** మండల కేంద్రంలోని క్యాంప్ కార్యాలయంలో బోథ్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి ఆడే గజేందర్ ని సోమవారం రోజున మర్యాద పూర్వకంగా కలిసిన బోథ్ ప్రాంత రైతులు.ఈ సందర్భంగా వారు పలు సమస్యలను ఆయన దృష్టికి తీసుకెళ్లారు,పలు సమస్యలను ఆయన దృష్టికి తీసుకెళ్లారు.స్పందించి సమస్య పరిష్కారానికి తనవంతుగా కృషి చేస్తానని ఆడే గజేందర్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బోథ్ ప్రాంత రైతులు బోథ్ పాక్స్ డైరెక్టర్ చాట్ల ఉమేష్ బోథ్ ఎఎంసి డైరెక్టర్ అబ్రర్ బోథ్ ఆత్మ డైరెక్టర్ రహీమొద్దీన్ పాల్గొన్నారు.

# పాలకుర్తిలో ఘనంగా బీపీ మండల్ జయంతి వేడుకలు



**పాలకుర్తి, ఆగస్టు 25 (జనంసాక్షి):** ఓబిసి రిజర్వేషన్ల పితామహుడు, బీహార్ మాజీ ముఖ్యమంత్రి, జాతీయ బీసీ కమిషన్ మాజీ చైర్మన్, శ్రీ బిందేశ్వర ప్రసాద్ మండల్ జయంతిని పురస్కరించుకుని సోమవారం మండల కేంద్రంలోని బస్టాండు ఎదురుగా పాలకుర్తి మండల యాదవ సంఘం అధ్యక్షుడు సలేంద్ర శ్రీనివాస్ యాదవ్, యాదవ సంఘం నాయకుడు, బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు సంఘీ వెంకన్న యాదవ్ ఆధ్వర్యంలో బిందేశ్వర ప్రసాద్ మండల్ యాదవ్107 వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు బీసీ సంఘం నాయకులు బీపీ మండల్ చిత్రపటానికి పూలమాలలు వేసి, నివాళులర్పించి, జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. అనంతరం ఓబిసి రాష్ట్ర కార్యదర్శి పులి గణేష్ గౌడ్, దేవస్థాన మాజీ చైర్మన్ చిలువేరి కృష్ణమూర్తి, తోటకూరి పాండుకృష్ణ యాదవ్, మాట్లాడుతూ ఓబిసి బీసీల చైతన్య ఆదర్శప్రాయుడు సంఘసంస్కర్త, స్వతంత్ర సమరయోధుడు,బీపీ మండల్ ఓబీసీ బీసీ రిజర్వేషన్ల కోసం ఎన్నో పోరాటాలు చేసిన మహనీయుడని అన్నారు. వెనుకబడిన తరగతుల కేంద్ర కమిషన్ చైర్మన్, వివరించి న,ఉత్తర బీహార్ రాష్ట్రంలో నీ సహర్స గ్రామంలో అత్యంత ధనికులైన యాదవ జమీందారు కుటుంబంలో జన్మించాడని. భారతదేశంలోని ప్రజలలో సగభాగం ఓ బిసిగా నివేదిక ప్రకారం నివేదించిన, భారత రాజకీయాల్లో ఎక్కువగా ఉన్న బలహీన వర్గాల కోసం పాలనపై పోరాటం చేసి ఓబీసీల, బీసీల రిజర్వేషన్ల అమలుకు 27% రిజర్వేషన్ల అమలుకు అధ్యాయం పోసిన మహా గొప్ప నాయకుడు బీపీ మండల్ అని కొనియాడారు. భారతదేశంలో మొట్టమొదటి వ్యక్తి బీపీ మండల్ రిజర్వేషన్లలో స్థానిక సంస్థలలో కులదొరల గడీల పరిపాలనను కూల్చి బడుగుల జీవితాలలో వెలుగులు నింపిన మహనీయుడు బీపీ మండల్ అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో వర్రె వెంకన్న యాదవ్, బైకాని ఐలేష్ యాదవ్, డాక్టర్ రాపోలు సత్యనారాయణ, కమ్మగాని నాగయ్య గౌడ్, మోలుగూరి యాకయ్య గౌడ్, ఎండి సలీం. లింగయ్య యాదవ్, గుమ్మడి రాజుల సాంబయ్య, కత్తుల బిక్షపతి యాదవ్, సలేంద్ర సంపత్ యాదవ్, పన్నీరు వెంకన్న, , బెల్లీ యుగంధర్ యాదవ్, చిదురాల రాజశేఖర్ నేత, శ్రీకాంత్, రమాకర్, తదితరులు పాల్గొన్నారు.

# ఎయిడ్స్ రహిత సమాజం నిర్మాణం కోసం విద్యార్థులు క్రియాశీలకంగా పాల్గొనాలి

- జిల్లా వైద్యాధికారి డాక్టర్ గోపాలరావు




**ములుగు ప్రతినిధి,ఆగస్టు 25(జనంసాక్షి):** జిల్లా కలెక్టర్ ఆదేశానుసారం తెలంగాణ స్టేట్ ఎయిడ్స్ కంట్రోల్ సొసైటీ (దిశ) ములుగు క్లస్టర్, రాష్ట్రవ్యాప్తంగా జరుగుతున్న అవగాహన కార్యక్రమం లోని భాగంగా ములుగు జిల్లాలో యూత్ – ఫెస్ట్ కార్యక్రమాన్ని ములుగు జిల్లా తెలంగాణ సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ కాలేజి జాకారంలో విద్యార్థిని విద్యార్థులకు 5% రెడ్ – మారథాన్" ను జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ఎన్ గోపాల్ రావు జెండా ఊపి ప్రారంభించారు. అనంతరం విద్యార్థినీ విద్యార్థులకు క్విజ్ కాంపిటీషన్ ఏర్పాటు చేసి ప్రతిభ కనబరిచిన విద్యార్థిని విద్యార్థులకు బహుమతి ప్రధానోత్సవం కావించి విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ, ఎయిడ్స్ రహిత సమాజ నిర్మాణం కోసం విద్యార్థిని విద్యార్థులు క్రియాశీలకంగా పాల్గొనాలని, గోప్యతను వీడి హెచ్ఐవి ఎయిడ్స్ పై చర్చించాలనే, ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని, హెచ్ఐవి ఎయిడ్స్ వ్యాధి అంటే ఏమి టి, ఎలా వస్తుంది మరియు నివారణ మార్గాలపై విద్యార్థిని విద్యార్థులు అవగాహన కలిగి ఉండాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రతిభ కనబరిచి బహుమతి పొందిన విద్యార్థిని విద్యార్థులు రాష్ట్రస్థాయిలో జరిగే పోటీలో పాల్గొంటారని, మరింత కృషితో రాష్ట్రస్థాయిలో కూడా విద్యార్థిని విద్యార్థులు ప్రతిభను కనబరిచి బహుమ తులను పొంది ములుగు జిల్లాను ముందు వరుసలో ఉంచాలని,మరియు ఎయిడ్స్ కంట్రోల్ ప్రోగ్రామ్ ఆఫీసర్ డాక్టర్ చంద్రకాంత్, కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వెంకటే శ్వర్లు, ములుగు జిల్లా స్పోర్ట్స్ సెక్రటరీ వెంకటేశ్వర్లరెడ్డి, దిశ సిపిఎం, కళాశాల ఫిజికల్ డైరెక్టర్ వెంకటరెడ్డి, ప్రభుత్వ కళాశాల ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్, నర్సింగ్ కాలేజ్ హెల్త్ ఎడ్యుకేటర్ సుజాత, ఆరోగ్య కార్యకర్త ఎన్జీవో సిబ్బంది పాల్గొన్నారు.

# మట్టి గణపతులను పూజించాలి

- మట్టి గణపతులను పంపిణీ చేసిన గ్రీన్ ఇండియా ఇన్చార్జి బొంపల్లి అరుణ్ రావు




**టేకుమట్ల ఆగస్టు 25 (జనంసాక్షి):** గ్రీన్ ఇండియా ఛాలెంజ్ లో భాగంగా వినాయక చవితి సందర్భంగా మాజీ రాజ్యసభ సభ్యుడు జోగినపల్లి సంతోష్ కుమార్ రూపొందించిన విత్తన గణపతి ప్రతిమను టేకుమట్ల మండలంలోని స్థానిక ఎస్సై దాసరి సుధాకర్ , కస్తూర్బా గాంధీ విద్యాలయం స్పెషల్ ఆఫీసర్ స్వప్న , మండల అధికారులకు గ్రీన్ ఇండియా ఛాలెంజ్ జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఇన్చార్జి బొంపల్లి అరుణ్ రావు సోమవారం అందజేశారు. ఈ సందర్భంగా అరుణ్ రావు మాట్లాడుతూ మట్టి గణపతిని పూజిద్దాం, పర్యావరణాన్ని కాపాడుదాం అని పిలుపునిచ్చారు విత్తన గణపతులను పూజలు చేసిన అనంతరం ఇంటి ఆవరణలో నిమజ్జనం చేయాలని సూచించారు. దీంతో గణపతి నుంచి మొక్క మొలుస్తుందన్నారు. ప్రతి ఒక్కరూ విత్తన గణపతుల ప్రతిష్టించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎండి అక్రమ్, శాస్త్రాల తిరుపతి, పైడిపల్లి కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

# సిల్వర్ మెడల్ అందజేత

- జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ




**మహా ముత్తారం ఆగస్టు 25(జనంసాక్షి):** సిల్వర్ మోడల్ జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ మహా ముత్తారం మండలానికి సంబంధించిన పలు శాఖల అధికారులకు సిల్వర్ మోడల్ అందజేశారు. సోమవారం మండలం లకు నీతి ఆయోగ్ ఆస్పిరేషన్ బ్లాక్ (సంపూర్ణత అభయాన్) భాగంగా విద్య, వైద్యం ,న్యూట్రిశాన్ , వ్యవసాయం , మౌలిక సదుపాయాలు,సామాజిక అభివృద్ధిలో భాగంగా సిల్వర్ మెడల్ గౌరవ కలెక్టర్ రాహుల్ శర్మ గారి చేతుల మీదుగా మండల పరిషత్ అభివృద్ధి అధికారి ఎం శ్రీనివాసరావు, డాక్టర్ సందీప్, డాక్టర్ దీప్తి, వ్యవసాయ అధికారి జి అనుష, అంగన్వాడి సూపర్వైజర్లు శ్రీమతి వీణ, నాగ రాణి, ఏపిఎం శ్రీమతి మాధవి. మండల విద్యాశాఖ అధికారి రవీందర్ రెడ్డి సంబంధిత శాఖల సిబ్బంది మరియు మండలంలోని ప్రధానోపాధ్యాయులు అంగన్వాడీ టీచర్లు, ఏఎన్ఎంలు, ఆశా వర్కర్లు అందరికీ ప్రశంసా పత్రాలు తోపాటు మండలకు మెడలను అందించడం జరిగినది. సమిష్టి కృషితో రాష్ట్రంలో 9 జిల్లాలో 10 మండలంలో పోటీలో మన మండలంకు రావటం చాలా అభినంద నీయం. జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ అధికారులను అభినందించారు.

# సెప్టెంబర్ 3న బిఎంఎస్ ఆధ్వర్యంలో కార్మిక పోరాట బహిరంగ సభ



**భూపాలపల్లి, ఆగస్టు 25 (జనంసాక్షి):** భూపాలపల్లి ఏరియాలో సింగరేణి కోల్ మైన్స్ కార్మిక సంఘ్ బిఎంఎస్ సెప్టెంబర్ 3న భూపాలపల్లి ఏరియాలో కార్మిక పోరాట బహిరంగ సభకు ముఖ్య అతిథి లుగా, ఈటల రాజేందర్ బీజేపీ ఎంపీ ప్రత్యేక ఆహ్వా నం. కొత్తకాపు లక్ష్మారెడ్డి బిఎంఎస్ జాతి నాయకు లు, బొగ్గు పరిశ్రమల ఇంచార్జ్, సభకు హాజరు కానున్నారు. సింగరేణి పరిశ్రమ పరిరక్షణకు, కార్మిక హక్కుల సంరక్షణక కొరకు దేశవ్యాప్త ఆందోళన కార్యక్రమాలలో భాగముగా సింగరేణి పరిశ్రమ ప్రగతికి సంస్థ భవిష్యత్తు,నూతన బొగ్గు గనుల ఏర్పాటుకు కార్మికుల సంక్షేమానికి ప్రాధాన్యత కల్పించడానికి బిఎంఎస్ కృషి చేస్తుందని. ప్రభుత్వా లు సింగరేణి యాజమాన్యం అవలంబిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలను మార్పు చేసే విధంగా కృషి చేస్తామని, దేశ వ్యాప్తంగా బొగ్గు పరిశ్రమలో జరుగు తున్న పరిణామాలను అధికమించాడానికి బిఎంఎస్తగు కార్యాచరణలో భాగంగా భూపాలపల్లిలో భారీ కార్మిక పోరాట సభను విజయవంతం చేయాల ని విజ్ఞప్తి చేశారు. ఈటల రాజేందర్ మల్కాజిగిరి పార్లమెంట్ సభ్యుల గారిని బహిరంగ సభకు ముఖ్య అతిధిగా ఆహ్వానం పలికిన సింగరేణి కోల్ మైన్స్ కార్మిక సంఘ్ బిఎంఎస్ నాయకత్వ బృందం నేడు హైదరాబాద్ లో తన నివాసంలో ప్రత్యేకంగా కలిసి సింగరేణి సంస్థ పరిరక్షణ కార్మిక సమస్యల పై ప్రత్యేకంగా చర్చించి బహిరంగ సభకు ఆహ్వానం పలకడం జరిగింది. కావున సింగరేణి కార్మికులు , సింగరేణి ప్రభావిత గ్రామ ప్రజలు తప్పకుండా హాజారు కాగలరని కోరుతున్నాం. ఈ కార్యక్రమ ంలో పాల్గొన్న నాయకులు దుస్స భాస్కర్, బోడకుంట శ్రీధర్, పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారెంటీలను అమలు చేయాలి

- బిజెపి రాష్ట్ర అధికార ప్రతినిధి కీర్తి రెడ్డి

**చిట్యాల ఆగస్టు 25 (జనంసాక్షి):** కాంగ్రెస్ ప్రభుత్వం అధికారం చేపట్టడానికి, వారు ఇచ్చినటువంటి ఆరు గ్యారెంటీల ను అమలు చేయాలని బిజెపి రాష్ట్ర అధికార ప్రతినిధి చందుపట్ల కీర్తి రెడ్డి అన్నారు .ఈ మేరకు సోమవారం బిజెపి మండల అధ్యక్షులు బుర్ర వెంకటేష్ గౌడ్ ఆధ్వర్యంలో ప్రజా సమస్యలపై మండల కేంద్రంలో ధర్నా కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బిజెపి రాష్ట్ర అధికార ప్రతినిధి చందుపట్ల కీర్తి రెడ్డి జిల్లా అధ్యక్షులు ఏడు నూతుల నిశిత రెడ్డి పాల్గొని ర్యాలీగా వెళ్లి స్థానిక తాసిల్దార్ షేక్ ఇమామ్ బాబాకు వినతి పత్రం అందజేశారు. అనంతరం వారు ఈ సందర్భంగా మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఉచిత హామీలతో మాయమాటలు చెప్పి గద్దెనెక్కిందని వాటన్నిటిని వెంటనే అమలు చేయాలని తెలిపారు. మండల కేంద్రంలోని పలు సమస్యలైన అంగన్వాడి సెంటర్, నాపాక ఆలయానికి అభివృద్ధి నిధులు, మండల కేంద్రంలో మహిళల కోసం సురభి కాంప్లెక్స్ నిర్మించాలని, మండల కేంద్రానికి ఏర్పాటైన కోర్టు, ఐటిఐ కాలేజీ, డిగ్రీ కాలేజీలను మంజూరు చేయాలన్నారు. ప్రభుత్వ ఆసుపత్రిలో ఖాళీగా ఉన్న డాక్టర్లను నియమించి మెరుగైన వైద్యం అందించాలి .భూపాలపల్లి జిల్లాలో పెద్దదైన చిట్యాల మండలాన్ని రెవెన్యూ డివిజన్ , ఫైర్ స్టేషన్, ఎస్బిఐ బ్యాంకు ఏర్పాట్లు చేయాలని అన్నారు. మోసపూరిత హామీలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ మండల కేంద్రంలో అభివృద్ధి జరగలేదని ఎద్దేవా చేశారు. ఈ



కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పాపయ్య, క్రమశిక్షణ కమిటీ వైస్ చైర్మన్ నాగపురి రాజమౌళి గౌడ్, లింగంపల్లి ప్రసాద్ రావు, రవి కిరణ్, పెండెల రాజు, గొర్రె శశి, దేశెట్టి గోపాల్, మైదం శ్రీకాంత్, తీగల జగ్గయ్య, చెక్క నరసయ్య, సయ్యద్ గాలిఫ్, మండల మొగిలి, గజనాల రవీందర్ ,శ్రీ పెల్లి అనిల్, గోపగాని స్వామి, శ్రీహరి, సంపత్, శ్రీనివాస్ రెడ్డి, ఐలయ్య, సారంగపాణి, రాజేందర్, మహేష్, వివేక్, చందు, మహేష్, మార్త అశోక్ పాల్గొన్నారు.

# ఐదు నెలల రేషన్ కమిషన్ డబ్బులు ఇప్పించాలి

- రేషన్ డీలర్ల సంఘం రెవెన్యూ అధ్యక్షుడు గట్టు మొగిలి



**స్టేషన్ ఘన్పూర్, ఆగస్టు 25 (జనంసాక్షి) :** రాష్ట్ర వ్యాప్తంగా ఉన్నటువంటి రేషన్ డీలర్లకు ఏప్రిల్ నుండి ఆగస్టు వరకు ఐదు నెలల కమిషన్ డబ్బులు రాక ఆర్థిక ఇబ్బందులు పడుతున్న దృష్ట్యా కమిషన్ డబ్బులు వెంటనే ఇప్పించాలని రేషన్ డీలర్ల సంఘం రెవెన్యూ డివిజన్ అధ్యక్షుడు గట్టు మొగిలి గౌడ్ ప్రభుత్వాన్ని కోరారు. ఐదు నెలల కమిషన్ డబ్బులు ఇప్పించాలని కోరుతూ డివిజన్ కేంద్రంలోని ఆర్డీవోకు, తాసిల్దార్ కు రేషన్ డీలర్ల సంఘం ఆధ్వర్యంలో సోమ వారం వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రేషన్ డీలర్లకు కాంగ్రెస్ ప్రభు త్వం మేనిఫెస్టోలో పెట్టిన విధంగా నెలకు 5 వేల గౌరవ వేతనం ఇవ్వాలని, రేషన్ షాపులను మినీ సూపర్ మార్కెట్లు గా గుర్తించి మరిన్ని నిత్యవసర సరుకులను పేద ప్రజలకు అందుబాటులోకి తేవాలని,రేషన్ డీలర్ల కు హెల్త్ కార్డులు జారీ చేయాలని, బియ్యం దిగుమతి చార్జీలను ప్రభుత్వమే భరించాలని, గత పది సంవత్స రాలుగా పేరుకుపోయిన పాత బకాయిలు వెంటనే చెల్లించాలని, గోదాం ప్రాంగణంలో శాశ్వత ప్రాతిపదిక న వే బ్రిడ్జిలు ఏర్పాటు చేయాలని, కరోనాతో మరణించిన రేషన్ డీలర్ల కుటుంబాలకు 20 లక్షల రూపాయ లు అందించాలని, రేషన్ దుకాణాల అద్దెను ప్రభుత్వ మే భరించాలని తదితర డిమాండ్లను వెంటనే పరిష్క రించి రేషన్ డీలర్లకు న్యాయం చేయాలని ప్రభుత్వాన్ని కోరారు.ఈ కార్యక్రమంలో రేషన్ డీలర్ల సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి సింగపురం మోహన్, మండల అధ్య క్షుడు అయిత వీరేశం,నాయకులు నలిమేల ఎల్లయ్య, చింత శ్రీనివాస్, గంగారపు సురేందర్, ప్రతాపగిరి శశికళ కొమురయ్య, పద్మ పాల్గొన్నారు.

# జిల్లా ఆర్గనైజర్ లక్ష్మణ్‌కు ఘనంగా సన్మానం



**పాలకుర్తి, ఆగస్టు 25 (జనంసాక్షి):** జనగామ జిల్లా కేంద్రంలోని ఓం సాయి గార్డెన్ లో జరిగిన జనగామ జిల్లా ఫోటోగ్రాఫర్స్ ,వీడియోగ్రాఫర్స్ అసోసియేషన్ నూతన కార్యవర్గం ప్రమాణ స్వీకారం కార్యక్రమం ఘనంగా జరిగింది.ఈ కార్యక్రమంలో నూతనంగా జిల్లా ఆర్గనైజర్ గా పాలకుర్తి కి చెందిన రాపోలు లక్ష్మణ్ బాధ్యతలు స్వీకరించి. ప్రమాణ స్వీకారం చేయడం జరిగింది.అనంతరం లక్ష్మన్ ను తెలంగాణ రాష్ట్ర ఫోటోగ్రాఫర్స్ అసోసియేషన్ అధ్యక్షులు యూకే హుస్సేన్, ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షులు గాదె లింగమూర్తి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి లాడే రవీందర్, రాష్ట్ర కోశాధికారి భీమిడి మాధవరెడ్డి, జనగామ జిల్లా అధ్యక్షులు కాముని రాము, పాలకుర్తి మండల ఫోటోగ్రాఫర్ అధ్యక్షులు రాపోలు రాంబాబు, కార్యదర్శి గజ్జి రాజు, ఉపాధ్యకులు గుడికందుల నరేష్, కోశాధికారి చిలుముల్ల బాబు, మాజీ జిల్లా నాయకులు పట్టూరి శ్రీనివాస్, ఎండీ పాషా, మాజీ మండల అధ్యక్షుడు జీడి సంజయ్, బొమ్మగాని ప్రదీప్, వర్ధమన్ శ్రీనివాస్,మండల ఫోటోగ్రాఫర్లు పట్టూరి రాకేష్, పన్నీరు సంతోష్, ఎలిగేటి సోమన్న, ఘనంగా సన్మానించారు.

# మనస్థాపం చెంది ఒకరు మృతి



**కాసిపేట ఆగస్టు 25 (జనంసాక్షి):** భార్యతో మన స్పర్ధలు రావడంతో భర్త పురుగుల మందుతాగి, చికిత్స పొందుతూ మృతిచెందాడు.. కాసిపేట ఏ ఎస్ఐ రవీందర్ తెలిపిన వివరాల మేరకు.. మల్లె పెల్లి శోభన్(42) తాండూర్ మండలంలోని అన్నారం గ్రామము, రేచిని, గ్రామానికి చెందిన అయిన కుటుంబీకులతో కలసి భరత్ కాలనీ సోమగూడెంలో నివాసం ఉంటూ ఆటో నడుపుకుంటూ తన జీవనాన్ని కొనసాగిస్తు న్నారు. ఇటీవలే భార్యాభర్తల మధ్య గొడవ విషయంలో, తన భార్య పుట్టింటికి వెళ్లిందని శోభన్ మనస్తాపం చెంది ఆదివారం ఉదయం పురుగుల మందు త్రాగగా, అతడిని మంచిర్యాలలోని హెల్త్ కేర్ హాస్పిటల్ కి తరలించారు. అక్కడినుండి మెరుగైన చికిత్స నిమిత్తము వరంగల్ ఎం.జీ.ఎం హాస్పిటల్‌కి తరలించి అక్కడచికిత్స జరుగుతుండగా సోమవారం ఉదయం మృతి చెందారు. అతని తమ్ముడు మల్లేపల్లి తిరుపతి దరఖాస్తు ఇవ్వగా ఏఎస్ఐ రవీందర్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# బీరవెల్లి ప్రాథమిక పాఠశాలకి ల్యాప్ టాప్స్ విరాళం



**సారంగాపూర్,ఆగస్టు25(జనంసాక్షి):** సారంగాపూర్ మండలం బీరవెల్లి గ్రామంలో ప్రాథమిక, పాఠశాల విద్యార్థులకు తన తండ్రి జ్ఞాపకార్థ కీర్తిశేషులు లక్కడి రాంచందర్ రెడ్డ రిటైర్డ్ ఎంఈఓ కుమారుడు లక్కడి రాజశేఖర్ రెడ్డి ఐఆర్ఎస్ కేంద్ర ప్రత్యక్ష పన్నుల విభాగం మెంబర్ ఉన్నారు. వారు వారి మానవత హృదయంతో విద్యార్థుల భవిష్యత్తుని దృష్టిలో ఉంచుకొని నాల్గు ల్యాబ్ టాప్‌లను అందేశారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు వసుందర , మాజీ సర్పంచ్ రవీందర్ రెడ్డి, ఎంపిటిసి కరుణ సాగర్ రెడ్డి, భూమా రెడ్డి, సుధాకర్ రెడ్డి, చంద్రశేఖర్ రెడ్డి విద్యార్థులు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# జర్జలిస్టుల సమస్యలపై తాసిల్దార్‌కు వినతి పత్రం అందజేత



**సారంగాపూర్, ఆగస్టు 25(జనంసాక్షి):** జర్నలిస్టులు ఎదుర్కొంటున్న సమస్యపై సోమవారం పలువురు జర్నలిస్టులు సారంగాపూర్ తహసిల్దార్ కార్యాలయంలో శ్రీదేవి మేడంకి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ అర్హత కలిగిన జర్నలిస్టులకు స్థలాలు, పింఛన్లు అందించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో పాత్రికేయులు చిన్నోళ్ల రాజకుమార్, శ్రీనివాస్, పిల్లి సిద్ధు, మోహన్, నవీన్, కైజర్ పాల్గొన్నారు.

# ఖననం చేసిన శవానికి పోస్టుమార్టం



**మల్హార్, ఆగష్టు 25(జనంసాక్షి):** ఖననం చేసిన శవానికి పోస్టుమార్టం చేసిన ఘటన మండలంలోని వల్లెంకుంట గ్రామంలో చోటు చేసుకు ంది. సోమవారం ఎస్సై నరేష్ తెలిపిన వివరాల ప్రకారం వల్లెంకుంట గ్రామానికి చెందిన వేల్పుల వెంకటి(46) ఈ నెల 17న మృతి చెందాడు. మృతుని కుటుంబ సభ్యులు మరణం పై ఎలాంటి అనుమానం లేక పోవడంతో 18న అంత్యక్రియలు(పూడ్చి పెట్టడం) నిర్వహించారు. వెంక టి కూలి చేసుకుంటూ జీవనం సాగిస్తున్న క్రమంలో గ్రామంలో పనికి వెళ్లిన చోట విద్యుత్ షాక్ కు గురైనట్లు గ్రామంలో ప్రచారం సాగ డంతో మృతుని భార్య రాజేశ్వరి భర్త మరణం పై అనుమానం ఉందవి 21న కొయ్యూర్ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసింది. సోమవారం రోజున మృత్తు న్ని పూడ్చి పెట్టిన ప్రదేశానికి చేరుకొని శవాన్ని వెలికితీసి తహసీ ల్దార్ రవికుమార్ ఆధ్వర్యంలో కేఎమ్సీ డాక్టర్లు నవీన్కుమార్, జితేందర్లు రీపో స్టుమార్టం నిర్వహించినట్లు కొయ్యూరు ఎస్సై వడ్లకొండ నరేష్ తెలి పారు.

## గానకోయిల అవార్డు అందుకున్న బూరుగు రవి గౌడ్



**స్టేషన్ ఘన్పూర్, ఆగస్టు 25 ( జనం సాక్షి )** :మండలంలోని తాటికొండ గ్రామానికి చెందిన కవి, గాయకుడు రాష్ట్ర కళాకారుడు బూరుగు రవి గౌడ్ సోమవారం టిపిసిసి రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సాంస్కృతిక రాష్ట్ర అధ్యక్షుడు చక్రాల రఘు చేతుల మీదుగా గాన కోయిల అవార్డు అందుకున్నారు. యాదాద్రి భువనగిరి జిల్లా, గుండాల మండలం,వెలిమజాల గ్రామంలో జేరి పోతుల అబ్బ సాయమ్మ ప్రధమ వర్ధంతి సందర్భంగా వారి కుమారుడు జేరిపోతుల పర శురాములు డాక్టరే ట్ నిర్వహించిన సంతాప సభలో భాగంగా టిపిసిసి రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సాంస్కృతిక రాష్ట్ర అధ్యక్షుడు చక్రాల రఘు, తెలంగాణ ఉద్యమ కవి గాయకుడు నేర్నాల కిషోర్, ఏపూరి సోమన్న,చుక్క రామ్ నర్సన్న, గట్టగళ్ళ సంజీవ్ జనగామ జిల్లా కల కుటుంబం ఆధ్వ ర్యంలో బూరుగు రవిగౌడ్ కు గానకోయిల అవార్డు అందజేశారు. ఈ సందర్భంగా బూరుగు రవి గౌడ్ మాట్లాడుతూ అవార్డు అందజేసిన టిపిసిసి రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సాంస్కృతిక రాష్ట్ర అధ్యక్షుడు చక్రాల రఘు, తెలంగాణ ఉద్యమ కవి గాయకుడు నేర్నాల కిషోర్,ఏపూరి గట్టగళ్ళ సంజీవ్,జేరిపోతుల పరశురాములుకు కృతజ్ఞతలు తెలిపారు.

## మట్టి వినాయక విగ్రహా లను ప్రతిష్టించాలి

### పర్యావరణ ప్రేమికుడు రామగిరి భాస్కరాచారి



**తొర్రూరు ఆగస్టు 25 ( జనం సాక్షి)** తొర్రూరు పట్టణ కేంద్రానికి చెందిన పర్యావరణ ప్రేమి కులు రామగిరి భాస్కరాచారి మాట్లాడుతూ వినాయక చతుర్థి పురస్కరిం చుకొని భక్తులందరూ మట్టి విగ్రహాలనే ప్రతిష్టించి పర్యావరణాన్ని కాపాడాలని పేర్కొన్నారు .ప్లాస్టర్ ఆఫ్ ప్యారిస్ తో తయారైన విగ్రహాలను ప్రతిష్టించి చెరువులో నిమజ్జనం చేయడం ద్వారా చెరువులో ఉండే నీరు కలుషితమై మనుషులు, జంతువులు , పక్షులు ,జలచరాల ఆరోగ్యంపై ప్రభావం పడుతుంది కావున ప్రతి ఒక్కరూ పర్యావరణాన్ని పరిరక్షించడానికి బాధ్యతగా తీసుకొని మట్టి వినాయక విగ్రహాలనే ప్రతిష్టించి పర్యావరణాన్ని కాపాడడంలో తమ వంతు కృషి చేయాలని పేర్కొన్నారు.

## నూతన సీఐని కలిసిన మండల బిఆర్ఎస్ నాయకులు



**గణపురం,ఆగష్టు 25 (జనం సాక్షి):** నూతన సర్కిల్ ఏర్పడి మెదటి సర్కిల్ ఇన్స్పెక్టర్ గా బాధ్యతలు తీసుకున్న సీఐ %Ch%. కర్ణాకర్ రావు ను సోమవారం బి ఆర్ ఎస్ మండల పార్టీ అధ్యక్షులు మోతె కర్ణాకర్ రెడ్డి ఆధ్వర్యంలో మండల నాయకులు కలిసి శుభకాంక్షలు తెలిపారు.సీఐ ని కలిసిన వారిలో మండల పార్టీ అధ్యక్షులు , మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ పోలుసాని లక్ష్మీ నరసింహారావు, పిఏసిఎస్ మాజీ ఛైర్మన్ పోరెడ్డి పూర్ణచంద్రారెడ్డి, మాజీ సర్పంచ్ లు నడిపెల్లి మధుసూదన్ రావు, తోట మానస శ్రీనివాస్, పెంచాల రవీందర్, కట్ల శంకరయ్య, మాజీ ఎంపీటీసీ మంద అశోక్ రెడ్డి, దాసరి రవి, నాయకులు గంజి జన్నయ్య, బైరగాని కుమారస్వామి, ఆరే సాంబరెడ్డి, రాందాస్ రాజు, కసిరెడ్డి వెంకటరమణారెడ్డి, ఉడుత సాంబయ్య, పిరాల దేవేందర్ రావు, పిన్నింటి శ్రీనివాసరావు, మామిండ్ల సాంబయ్య, చీటీ శంకర్ .అంజద్, గాజర్ల చింటూ తదితరులు పాల్గొన్నారు.

## రేషన్ డీలర్ల కమీషన్ వేంటనే విడుదల

### చేయాలని తహాశీల్దార్ వినతి

**మహదేవపూర్ :ఆగస్టు 25 (జనంసాక్షి) :** రేషన్ డిలర్ల కమిషన్లు గత ఐదునేలల నుండి ఇవ్వడం లేదని ఐదు నెలల నుండి ఆగిన డీలర్ల కమిషనర్లను ప్రభుత్వం వేంటనే విడుదల చేయాలని తహాశీల్దార్ రామారావు కు వినతి పత్రం అందజేశారు. ఈకార్యక్రమంలో మండల అధ్యక్షులు కోండయ్య.ఉపాద్యక్షులు ఆజ్మత్ . రాకేష్.డిలర్లు పాల్గొన్నారు.




## ఉద్యోగుల రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా గొర్లపల్లి గణేష్ ఎన్నిక

**మంగపేట ఆగస్ట్ 25(జనంసాక్షి)**రాష్ట్ర అర్చక, ఉద్యోగుల మలిదశ (గ్రాంట్ ఇన్ ఎయిడ్) సాధన సమితి నూతన సంఘం ఏర్పాటు చేసి ఉద్యోగుల రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా మల్లూరు గ్రామానికి చెందిన గొర్లపల్లి గణేష్ ను ఏకగ్రీవంగా ఎన్నుకొని నియామక పత్రాన్ని అందజేసినట్లుజిఉద్యోగుల రాష్ట్ర అధ్యక్షుడు దురిశెట్టి విద్యాసాగర్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. హైదరాబాదులోని బోలక్పూర్ భవాని శంకర దేవాలయ ప్రాంగణంలో సోమవారం రాష్ట్రంలోని అర్చక ఉద్యోగుల సమావేశాన్ని ఏర్పాటు చేయగా ఈ సమావేశంలోనే అర్చక ఉద్యోగుల మలిదశ (గ్రాంట్ ఇన్ ఎయిడ్) సాధన సమితి అనే నూతన సంఘాన్ని సభ్యులందరూ కలిసి ఏర్పాటు చేశారు. అనంతరం నూతన రాష్ట్ర కమిటీని ఎన్నుకున్నారు. అర్చక ఉద్యోగుల మలిదశ (గ్రాంట్ ఇన్ ఎయిడ్) సాధన సమితి రాష్ట్ర ఉద్యోగుల అధ్యక్షుడిగా దురిశెట్టి విద్యాసాగర్ ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అనంతరం విద్యాసాగర్ ఉద్యోగుల రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా మల్లూరు శ్రీ హేమాచల లక్ష్మీనరసింహస్వామి



ఆలయంలో విధులు నిర్వహిస్తున్నటువంటి గొర్లపల్లి గణేష్ ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ గణేష్ మాట్లాడుతూ నాపై నమ్మకంతో రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా ఎన్నుకున్నందుకు రాష్ట్ర కమిటీకి, సభ్యులందరికీ కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం సభ్యులందరూ కలిసి రాష్ట్ర కమిటీని ఘనంగా సత్కరించారు.

## చాకలి ఐలమ్మ జయంతి వర్ధంతి వేడుకలను ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలి

**ఏటూరునాగారం,ఆగస్టు25( జనంసాక్షి)** .చాకలి ఐలమ్మ జయంతి, వర్ధంతి కార్యక్రమాలను ప్రభుత్వం అధికారికంగా చేపట్టాలని చాకలి ఐలమ్మ విగ్రహ నిర్వహణ కమిటీ అధ్యక్షుడు పర్వతాల దయాకర్ ప్రభుత్వాన్ని కోరారు. మండల కేంద్రంలో వై జంక్షన్ లో ఇటీవల ఏర్పాటు చేసిన చాకలి ఐలమ్మ విగ్రహం వద్ద ఆదివారం విగ్రహ నిర్వహణ కమిటీ ఏర్పాటు చేయడం జరిగింది. కమిటీ అధ్యక్షులుగా మండల కేంద్రానికి చెందిన రజక సంఘం సభ్యులు



పర్వతాల దయాకర్ ను అధ్యక్షుడిగా, ఉపాధ్యక్షులుగా చింతలపల్లి సుమన్, ప్రధాన కార్యదర్శిగా మడిగల సురేష్, ప్రచార కార్యదర్శులుగా చింతలపల్లి విక్రం, శంకరపు కోటేశ్వరరావు, ఉప్పాల వెంకటేశ్వర్లు, కోశాధికారిగా ముక్కెర లాలయ్య, కార్యవర్గ సభ్యులుగా పాశం యాకయ్య, కుదురుపాక సత్యం, మాటూరు కొండయ్య, కొప్పెర్ల నారాయణ, సోమారపు సత్యనారాయణ, నల్ల తీగల రమేష్, మాదారపు నాగేష్, పుణ్యం ప్రశాంత్, పుణ్యం కిరణ్, ముక్కెర రవి, గడ్డం చిరంజీవి, ముక్కెర నరేష్, గౌరవ సలహాదారులుగా పర్వతాల సమ్మయ్య, చింతలపల్లి వెంకటేశ్వర్లు, పర్వతాల లాలయ్య, ముక్కెర లాలయ్య (లడ్డు), ముక్కెర లాలయ్య (మాజీ పెద్దమనిషి), పర్వతాల బిక్షపతి, ముక్కెర బిక్షపతి, పర్వతాల రాంబాబు, ముక్కెర నాగభూషణం లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా అధ్యక్షుడు దయాకర్ మాట్లాడుతూ, మండల కేంద్రంలోని వై జంక్షన్ వద్ద చాకలి ఐలమ్మ విగ్రహాన్ని సంవత్సరం క్రితం ఏర్పాటు చేయడం జరిగిందని, ఐలమ్మ జయంతి, వర్ధంతి వేడుకలను ప్రభుత్వం అధికారికంగా నిర్మించడానికి తన వంతు బాధ్యతగా కార్యక్రమంను తూచా తప్పకుండా నిర్వహిస్తానని తెలిపారు. ఈ విషయంపై జిల్లా కలెక్టర్ కు మెమోరండం ఇవ్వను న్నట్లు తెలిపారు. మండలంలోని రజకులు కమిటీ చేయు పనులకు అందరూ పార్టీలకు అతీతంగా హాజరై విజయవంతం చేయడానికి సహకరించాలని చాకలి ఐలమ్మ విగ్రహ నిర్వహణ కమిటీ అధ్యక్షుడు దయాకర్ ఈ సందర్భంగా కోరారు.

## పోడు వ్యవసాయం చేసుకుంటున్న కోత్తి కోయ గిరిజనులకు పోడు పట్టాల ఇవ్వాలి




### యం సిపిఐ పార్టీ

**ములుగు ప్రతినిధి,ఆగష్టు 25(జనంసాక్షి).**జిల్లా కేంద్రంలో యం సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో గుత్తి కోయ గిరిజనులకు పోడు భూమి పట్టాలు ఇవ్వాలంటూ జిల్లా కలెక్టర్ కార్యలయం ముందు ఆందోళన చేపట్టారు. సోమవారం రోజున మంగపేట మండలం బాలన్నగూడెం గ్రామపంచాయతీ పరిధిలోని ఓంకార్ నగర్ లో నివాసముంటున్న గుత్తి కోయ గుంపు కుటుంబాలతో యం సిపిఐ పార్టీ కేంద్ర కమిటీ నాయకులు సింగతి సాంబయ్య ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ కు వినతిపత్రం సమర్పించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి యం సిపిఐ పార్టీ కేంద్ర కమిటీ నాయకులు సాంబయ్య మాట్లాడుతూ బాలన్న గూడెం గ్రామపంచాయతీ పరిధిలోని 40 మంది గుత్తి కోయ తెగకు చెందిన గిరిజన కుటుంబాలు పది సంవత్సరాలకు పైబడి నివాసం ఏర్పాటు చేసుకుని జీవిస్తున్నారు అని అన్నారు. వారి జీవనోపాధి కోసం 40 కుటుంబాల గిరిజనులు 20 ఎకరాలలో పోడు చేసుకుని వ్యవసాయం చేస్తున్న క్రమంలో ఆటవిశాఖ అధికారులు దాడులు చేయడం హేయమైన చర్య అని అన్నారు. పదేళ్లుగా నివాసం ఏర్పాటు చేసుకున్న గిరిజనుల పై నానా రకాలుగా ఆటవిశాఖ అధికారులు ఇబ్బందులకు గురి చేస్తూ, జీవనోపాధి కోసం వ్యవసాయం చేసుకుంటున్న పోడు వ్యవసాయ పంటలపై దాడులు చేయడం సరైంది కాదని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం పోడు వ్యవసాయం చేసుకున్న గిరిజనులకు పట్టా పాస్ పుస్తకాలు ఇస్తామని హామీలను గాలికి వదిలేసారని గుర్తు చేశారు. బాలన్నగూడెం సమీపంలోని ఓంకార్ నగర్ కాలనీలో నివాసం ఉంటున్న గుత్తి కోయ గిరిజనులకు జిల్లా కలెక్టర్ స్పందించి అటవీ శాఖ అధికారుల దాడులను నివారించాలని కోరారు. 40 కుటుంబాలు వ్యవసాయం కోసం పోడు చేసుకున్న 20 ఎకరాల భూమికి పోడు పట్టాలు ఇప్పించి గుత్తి కొయ గిరిజలను ఆదుకోవాలని కోరారు. బాలన్న గూడెం గ్రామ గిరిజనులకు న్యాయం జరిగే వరకూ యం సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలను నిర్వహిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ములుగు జిల్లా కన్వీనర్ దాసరి ముత్తయ్య, మరియు గుత్తి కోయ గిరిజనులు కోర్స లక్ష్మణ్, వట్టం జగన్, తెల్లం లక్ష్మినర్సయ్య తదితరులు పాల్గొన్నారు.

# మట్టి ప్రతిమలనే పూజిద్దాం!

హెచ్చరిస్తున్నారు. దీంతోపాటుగా విగ్రహాలను వేసే వివిధ రకాల రంగుల్లో సైతం సిలికాన్, పాదరసం, కాడ్మియం, సీసం, కర్బనం, మలిబ్దినం, అర్సెనిక్, క్రోమియం వంటి లోహాలు ఉంటాయి. వీటితో తయారు చేసిన విగ్రహాలను వాడడంతో పాటు నీటిలో నిమజ్జనం చేయడం వల్ల నీటిలో ఆమ్లత్వం బాగా పెరుగుతుంది. అంతేకాక లోహాల సాంద్రత పెరిగి నీటిలోని చేపలు, కప్పలు, జలచర జీవులకు శ్వాస ఆడక మృత్యువాత పడే అవకాశం ఉంది.

**మట్టి విగ్రహాల పై అవగాహన కరువు...**

మట్టి విగ్రహాల తయారీ, వినియోగం పై ప్రజలకు అవగాహన కరువైంది. దీంతో ప్రజలు అధికంగా రంగురంగుల ప్లాస్టర్ ఆఫ్ ప్యారిస్ విగ్రహాల పైనే ఆకర్షితులవుతున్నారు. ఈనెల 27న బుధవారం రోజున వినాయక చవితి పండుగ సందర్భంగా ఊరూరా, వాడవాడలా విగ్రహాలను ప్రతిష్టించేందుకు ఆయా గ్రామాల ఉత్సవ కమిటీలు సిద్ధమవుతున్నాయి. ప్లాస్టర్ ఆఫ్ పారిస్ తో తయారుచేసిన విగ్రహాలు వివిధ ఆకారాల్లో ఎత్తుల్లో ఆకర్షణీయంగా ఉండడంతో అటువైపే మొగ్గు చూపనున్నారు. కాని వీటివల్ల కలిగే అనర్థాలను విస్మరిస్తున్నారు. నీటిలో సులభంగా కరిగే బంకమట్టితో పాటు ప్రకృతికి హాని కలిగించని సహజమైన రంగులతో వినాయక విగ్రహాలను తయారు చేయడం వల్ల ప్రకృతికి ఎలాంటి ఇబ్బంది కలగదని శాస్త్రవేత్తలు చెబుతున్నారు. ఇప్పటికే కొన్ని స్వచ్ఛంద సంస్థలు, జన విజ్ఞాన వేదిక తెలంగాణ, పర్యావరణ వేత్తలు మట్టి విగ్రహాల తయారీ వాటిని వినియోగించాలనే విషయమై ప్రజలకు అవగాహన కల్పిస్తున్నారు.

**మట్టి ప్రతిమలే మేలు...**

బంకమట్టితో రూపొందించే విగ్రహాల వల్ల పర్యావరణానికి ఎలాంటి హాని ఉండదు. వినాయక ఉత్సవాలను నిర్వహించే భాద్రపద మాసంలో అన్ని చెరువులు నీటితో నిండి కళకళలాడుతుంటాయి. చెరువు దరిలో బంకమట్టికి కొదువ ఉండదు. దీంతో చేతిలో ఇమిడే విగ్రహాలతో మొదలుకొని కంక బొంగులు, జనపనార, గడ్డి, పీచు సాయంతో మట్టి విగ్రహాలను తయారు చేయవచ్చు. వాటికి సహజ రంగులు అద్దితే ఆకర్షణతో పాటు ప్లాస్టర్ ఆఫ్ పారిస్ తో తయారుచేసిన విగ్రహాలకు ఏమాత్రం తీసిపోవు. అలాగే మట్టి విగ్రహాలను నీటిలో నిమజ్జనం చేసిన గంటలోపే కరిగిపోతాయి. పర్యావరణానికి కూడా ఎలాంటి హాని ఉండదు.

**సంరక్షిస్తేనే మానవ మనుగడ...**

గ్రామాలకు ప్రాణాధారమైన చెరువులను రక్షించుకోవాల్సిన అవసరం ప్రతి ఒక్కరిపై ఉంది. ప్రభుత్వం కూడా చెరువుల సంరక్షణకు, పునరుద్ధరణకు నడుం బిగించి గత కొన్ని సంవత్సరాల క్రితం మిషన్ కాకతీయ పేరిట ఒక్కొక్క చెరువుకు లక్షలాది రూపాయలు ఖర్చు చేసింది. అలాగే చెరువులలోని మట్టిని పూడిక తీయించి జవసత్వాలు నింపింది. గ్రామాలలోని చెరువులను కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరి పై ఉంది. ప్లాస్టర్ ఆఫ్ పారిస్ విగ్రహాలు, ఇతర వ్యర్థాలతో చెరువులు కలుషితం కాకుండా సంరక్షించుకోవాల్సిన బాధ్యత ఎంతైనా ఉంది. ఇందుకోసం ప్రతి ఒక్కరిలోనూ చైతన్యం రావాలి. సహజరంగులు మట్టితో తయారుచేసిన విగ్రహాలను ప్రతిష్టించే విధంగా అవగాహన కల్పించాలి.

**సిద్ధార్థలో 12 ఏళ్లుగా మట్టి వినాయక విగ్రహానికే పూజలు...**



మండల కేంద్రంలోని సిద్ధార్థ గురుకుల హైస్కూల్లో గత 12 సంవత్సరాలుగా మట్టి వినాయక విగ్రహానికి పూజలు నిర్వహిస్తున్నారు. పాఠశాల ఆవరణలో వినాయక చవితి సందర్భంగా మట్టి వినాయక విగ్రహాన్ని హన్మకొండ నుండి ప్రత్యేకంగా కొనుగోలు చేసి తీసుకువచ్చి ప్రతిష్టిస్తున్నారు. అనంతరం ప్రతిరోజు విద్యార్థులతో కలిసి ఉపాధ్యాయులు తొమ్మిది రోజులపాటు వినాయక విగ్రహానికి పూజలు నిర్వహించి చివరి రోజు ప్రత్యేక పూజల నడుమ స్థానిక కోపాకుల చెరువులో నిమజ్జనం చేస్తున్నారు. ఈ ఏడాది కూడా మళ్లీ మట్టి వినాయక విగ్రహాన్ని ప్రతిష్టించనున్నట్లు పాఠశాల ప్రిన్సిపాల్ అండెం కరుణాకర్ రెడ్డి తెలిపారు.

**మట్టి వినాయక విగ్రహాలనే పూజించాలి : మెట్టుపల్లి జ్యోతి, కస్తూర్బా స్పెషల్ ఆఫీసర్, చెన్నారావుపేట.**



మట్టి వినాయక విగ్రహాలనే పూజించాలి. ప్లాస్టర్ ఆఫ్ పారిస్ వినాయక విగ్రహాల వల్ల పర్యావరణానికి ముప్పు వాటిల్లే ప్రమాదం ఉంది. నీటి కాలుష్యం కూడా జరుగుతుంది. అంతేకాక విషతుల్యమైన నీటిలో జల చరాలు కూడా జీవించలేకపోతున్నాయి. పర్యావరణానికి కూడా ముప్పు వాటిల్లుతుంది. కావున మట్టి వినాయక విగ్రహాలను ప్రతిష్టించడమే మేలు. అదేవిధంగా పర్యావరణ పరిరక్షణను ప్రతి ఒక్కరూ బాధ్యతగా తీసుకోవాలి. పాఠశాలలో మట్టి వినాయక విగ్రహాల వల్ల కలిగే ఉపయోగాల గురించి విద్యార్థులకు అవగాహన కల్పించాం.

## నిరంతర కృషి వల్లే జిల్లాకు గౌరవం

నిలబడేలా చర్యలు కొనసాగించాలని కలెక్టర్ తెలిపారు. అనంతరం ఆయా విభాగాల అధికారులకు సిబ్బందికి మెమొంటోలు, ప్రశంసాపత్రాలు అందచేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విజయలక్ష్మి, సీపీఓ బాబురావు, జిల్లా వైద్యాధికారి డా మధుసూదన్, డిఆర్డీఓ బాలకృష్ణ, డీఈఓ రాజేందర్, పశు సంవర్ధక శాఖ డిడి డా కుమారస్వామి, వ్యవసాయ అధికారి బాబు రావు, సంక్షేమ అధికారి మల్లీశ్వరి, ఆయా బ్లాకు మండలాల అధికారులు పాల్గొన్నారు.

## పూర్వ విద్యార్థులు తోటి స్నేహితురాలుకు ఆర్థిక సాయం



**పాలకుర్తి, ఆగస్టు 25 (జనంసాక్షి) :** 2004-2005 బ్యాచ్ లో పదవ తరగతి చదివిన పూర్వ విద్యార్థులు తోటి స్నేహితురాలు గాదెపాక రేణుక భర్త వినయ్ కుమార్ 15 రోజుల క్రితం గుండెపోటుతో మరణించగా, తొటి స్నేహితురాలును పూర్వ విద్యార్థులు పరామర్శించి. ప్రగాఢ సానుభూతిని తెలిపి. రూ,20 వేల రూపాయల ఆర్థిక సహాయం అందించారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు రాపాక అనిల్, జీడి నరేందర్, గాదెపాక కిరణ్, గాదపాక భాస్కర్. నసిరుద్దీన్, కొన్నే భద్రి, కుమార్, గజేందరు, సరిత, స్వప్న. తదితరులు పాల్గొన్నారు.

## ఆరు గ్యారెంటీల అమలుపై పోరాటానికి సిద్ధం కావాలి

**తెలంగాణ జాగృతి బలోపేతానికి కృషి చేయాలి..**

**జాగృతి యూత్ రాష్ట్ర అధ్యక్షుడు కె.శివారెడ్డి..**



**మహబూబాబాద్ ప్రతినిధి, ఆగస్టు 25 (జనం సాక్షి):** కల్వకుంట్ల కవిత నాయకత్వంలో తెలంగాణ జాగృతి సంస్థ బలోపేతానికి జాగృతి కార్యకర్తలు కృషి చేయాలని తెలంగాణ జాగృతి యువజన విభాగం రాష్ట్ర అధ్యక్షుడు కంచర్ల శివారెడ్డి అన్నారు మహబుబాబాద్ జిల్లా పర్యటనలో భాగంగా జిల్లా జాగృతి యువజన విభాగం అధ్యక్షుడు గందసిరి వేణు ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలో విలేఖరుల సమావేశం ఏర్పాటు చేశారు ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజాలకు ఇచ్చిన హామీలు అమలు చేసే వరకు ప్రభుత్వంపై ప్రజల తరుపున తెలంగాణ జాగృతి ఆధ్వర్యంలో పోరాటలు నిర్వహించలని అన్నారు రాబోయే రోజుల్లో తెలంగాణ జాగృతి ఆధ్వర్యంలో జిల్లా కమిటీలు ఏర్పాటు చేసి ప్రజాల పక్షాన నిరంతరం పోరాటనికి సిద్ధమౌతామని వారు తెలిపారు. మహబూబాద్ జిల్లా కు విచ్చేసిన సందర్భంగా రాష్ట్ర అధ్యక్షులు ఉపాధ్యక్షులకు శాలువాలతో సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు ఆల్వాల జితేందర్ రవి రాథోడ్, గిరగని శ్యామ్ సత్యనారాయణ వెంకట్ వీరెందర్ వేణు గణేష్, హర్షిత్ తదితరులు పాల్గొన్నారు.

## రైతుల కష్టాలను పట్టించుకోని కాంగ్రెస్ ప్రభుత్వం

**బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు బానోత్ సారంగపాణి**



**నల్లబెల్లి, ఆగస్టు 25 (జనంసాక్షి):** రైతుల కష్టాలను కాంగ్రెస్ ప్రభుత్వం పట్టించుకోకుండా ఇబ్బందులకు గురి గురి చేస్తుందని బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు బానోత్ సారంగపని ఆరోపించారు. నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి ఆదేశాల మేరకు యూరియా కొరతపై మండల కేంద్రంలోనీ ప్రధాన రహదారిపై బీఆర్ఎస్ మండల పార్టీ ఆధ్వర్యంలో ధర్నా కార్యక్రమాన్ని సోమవారం చేపట్టారు. ఈ సందర్భంగా సారంగపాణి మాట్లాడుతూ రైతులకు అవసరమైన యూరియా సరఫరాలో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విఫలం చెందాడని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రైతులు అనేక ఇబ్బందులను ఎదుర్కొంటున్నారని తెలిపారు. యూరియా కోసం రైతులు గాయాలపాలు అవుతున్న ప్రభుత్వాలు పట్టించుకున్న పాపన పోలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ చైర్మన్ చెట్టుపెల్లి మురళీధర్ రావు, మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ పాలెపు రాజేశ్వరరావు, మండల ప్రధాన కార్యదర్శి కోటి లింగాచారి, క్లస్టర్ బాధ్యులు శివాజీ, మోహన్ రెడ్డి, వివిధ గ్రామాల మాజీ సర్పంచ్, ఎంపీటీసీలు, మండల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## పెంచుతానన్న పింఛన్ ఏమాయె?

- **ఎంఎస్పి రాష్ట్ర నాయకులు పాశం సాంబయ్య. వికలాంగుల జిల్లా కార్యదర్శి రుద్ర తిరుపతి**



**గూడూరు, ఆగస్టు25 (జనంసాక్షి):** ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ వికలాంగులకు, వృద్ధులకు, ఒంటరి మహిళలకు,గీత కార్మికులకు, పెంచుతనాన్న పింఛన్ నేటి వరకు అమలు చేయలేదని ఎంఎస్పి రాష్ట్ర నాయకులు పాశం సాంబయ్య, వికలాంగుల సమితి జిల్లా కార్యదర్శి రుద్ర తిరుపతి అన్నారు.సోమవారం గూడూరు మండలం గోవిందపురంలో మండల అధ్యక్షులు గుర్రం ప్రభాకర్ అధ్యక్షతన సమావేశానికి ముఖ్య అతిధులుగా ఎంఎస్పి రాష్ట్ర నాయకులు పాశం సాంబయ్య,జిల్లా వికలాంగుల హక్కుల పోరాట సమితి జిల్లా కార్యదర్శి రుద్ర తిరుపతి హాజరై మాట్లాడుతూ పింఛన్ల పెంపు ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చేందుకు సెప్టెంబర్ 9న చలో హైదరాబాద్ వికలాంగుల మహా గర్జన భారీ బహిరంగసభ నిర్వహిస్తున్నారని, ఈ బహిరంగ సభకు గూడూరు మండలం నుండి అదిక సంఖ్యలో పాల్గొనాలని అన్నారు.ఈ సమావేశంలో బుడిగే శ్రీరాములు,వికలాంగుల హక్కుల పోరాట సమితి మహిళా మండల అధ్యక్షురాలు కానిపాటి కళావతి,ఒరే పద్మ, పుల్లపు లింగమ్మ,సాయిలు,లక్ష్మి,సూర్య, వెంకటయ్య, శీను, తదితరులు పాల్గొన్నారు.

## ఉపరితల గని పని స్థలాలను పరిశీలించిన సింగరేణి డైరెక్టర్



**శ్రీరాంపూర్ (జనం సాక్షి):** శ్రీరాంపూర్ ఉపరితల గని పని స్థలాలను సింగరేణి డైరెక్టర్ ప్రాజెక్ట్స్ అండ్ ప్లానింగ్ వెంకటేశ్వర్లు ఏరియా జీఎం శ్రీనివాసుతో కలిసి సోమవారం పరిశీలించారు.ఈ సందర్భంగా డైరెక్టర్ ఆర్థిక సంవత్సరంలో నిర్దేశించిన ఉత్పత్తి లక్ష్యాలపై అధికారులకు,సిబ్బందికి మార్గనిర్దేశం చేశారు.ఉపరితల గనిలోని క్వారీలోకి వెళ్లి కోల్ బెంచ్ లను,ఆఫ్ లోడింగ్ ప్రదేశాలను పరిశీలించి,ఉత్పత్తి పెంపుదల కొరకు తగిన సూచనలు ఇవ్వడం జరిగింది.రక్షణతో కూడిన ఉత్పత్తి సాధించాలని దానికి అనుగుణంగా ముందుకు వెళ్లాలని, సిఆర్ఆర్,జీవిఆర్ ఓబి కాంట్రాక్ట్ కంపెనీ వారికి నిర్దేశించిన రోజువారి లక్ష్యం సాధించడానికి కావలసిన ఏర్పాట్లు చేసుకోవాలని,తప్పనిసరిగా నిర్దేశించిన లక్ష్యాన్ని సాధించాలని సూచించారు. ఈ ఆర్థిక సంవత్సరానికి నిర్దేశించిన 35 లక్షల బొగ్గు ఉత్పత్తి ఉత్పాదకత సాధించడంలో ముందుండాలని కోరారు.క్వారిలో నీటిని నిలవ ఉండకుండా చూసుకోవాలని పంపుల ద్వారా నీటిని ఎప్పటికప్పుడు పైకి పంపించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో శ్రీరాంపూర్,ఇందారం ఉపరితల గని ప్రాజెక్ట్ ఆఫీసర్లు చిప్ప వెంకటేశ్వర్లు,ఏ వెంకటేశ్వర రెడ్డి,గని మేనేజర్ ఐ శ్రీనివాస్,ప్రాజెక్ట్ ఇంజనీర్ నాగరాజు,ఏరియా క్వాలిటీ ఇంచార్జ్ కె వెంకటేశ్వర్ రెడ్డి,సేఫ్టీ ఆఫీసర్ శ్రీధర్, సర్వే అధికారి సంపత్,తదితరులు పాల్గొన్నారు.

## ఆదికర్మ యోగ అభియాన్‌పై అవగాహన

**ములుగు ప్రతినిధి, ఆగష్టు 25(జనంసాక్షి) :** కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఆది కర్మ యోగ అభియాన్ కార్యక్రమం పై జిల్లా అధికారులకు అవగాహన సదస్సులో జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం వికాసత్ భారత్ కార్యక్రమంలో భాగంగా దేశంలోని గిరిజనులందరినీ అభివృద్ధి చేయాలని సంకల్పించిదని, అందులో భాగంగా ఆది కర్మ యోగి కార్యక్రమాల ద్వారా 7 డిపార్ట్మెంట్ల నుండి రాష్ట్ర స్థాయి శిక్షణ పంపించడం జరిగిందని, జిల్లా మాస్టర్ ట్రైనర్స్ తో జిల్లా ఉన్నత అధికారులకు అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగిందని, అన్ని శాఖల సమన్వయంతో సంపూర్ణమైన ప్రభావంతమైన మార్పుల కోసం ప్రభుత్వ ప్రయత్నాలను ఏక కృతం చేసి అత్యంత మారుమూల గిరిజన ప్రాంతాలకు కీలక సేవలను విస్తరింప చేయడంలో భాగంగా 17 శాఖల పరమైన మంత్రిత్వ శాఖల సమన్వయంతో 25 సృజనాత్మకతలను ముఖ్యంగా మౌలిక వసతులు ఆరోగ్య, విద్య జీవన ఉపాధి కల్పించడం గురించి అవగాహన కల్పించాలని అన్నారు.

## ఘట్కేసర్ 108 అంబులెన్స్‌ను ఆకస్మికంగా తనిఖీచేసిన జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డా. కౌశిక్




ప్రతినిధి ఘట్కేసర్ ఆగస్టు, 25 (జనంసాక్షి): మేడ్చల్ జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డా. కౌశిక్ ఘట్కేసర్ 108 అంబులెన్స్ ను ఆకస్మికంగా తనిఖీ చేశారు. అంబులెన్స్ లో ఉన్న అత్యవసర వైద్య పరికరాలను పరిశీలించారు. అంబులెన్స్ లో ఉన్న , ఆక్సిజన్, సక్షన్ అప్పరేటర్ అన్ని వైద్య పరికరాలను వాటి పనితీరును పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమములో అంబులెన్స్ సిబ్బంది పైలెట్ బద్రు నాయక్ , ఈఎంటి రమేష్ ఇతర వైద్య శిబ్బంది సిబ్బంది పాల్గొన్నారు.

## యూరియా కోసం రోడ్డెక్కిన రైతన్న

- దొంగ చాటున యూరియా అమ్ముకుంటున్నారు.
- రైతుల కష్టాలను పట్టించుకునే నాథుడే కరువయ్యాడు



మర్పల్లి ఆగస్టు 25 (జనంసాక్షి): ఉదయం నుండి యూరియా ఇస్తానని పడిగాపులు కాస్తే సర్వర్ రావడం లేదు యూరియా ఇవ్వడం కుదరదని నిర్వాహకులు చెప్పడంతో రైతులు రోడ్డుపైకెక్కి రాస్తారోకో చేసి నిరసన తెలిపారు. సోమవారం మండల కేంద్రంలోని ఆగ్రోస్ రైతు సేవా కేంద్రం వద్ద రైతులు యూరియా ఇస్తారని సమాచారంతో పొద్దున్నుండి అక్కడనే పడిగాపులు కాశారు. తీరా నిర్వాహకులు వచ్చి యూరియా ఇద్దామని ఈపాస్ మెషిన్ ఓపెన్ చేస్తే సర్వర్ బిజీ వచ్చి ఈపాస్ యంత్రం పనిచేయకపోవడంతో ఇప్పుడు ఇవ్వడం కుదరదని రైతులకు చెప్పడంతో రైతులు తీవ్ర నిరాశకులోనై తహసిల్దార్ ముందు ఉన్న రోడ్డులో ధర్నాకు దిగి మాకు వెంటనే యూరియా ఇప్పించాలని లేదంటే తీవ్ర ఆందోళన చేపడుతామని రాస్తారోగా చేశారు. పోలీసులు రంగ ప్రవేశం చేసి రైతులకు నచ్చజెప్పి ఎలాగైనా ఇచ్చేటటువంటి చూసి చెప్పడంతో రైతులు రాస్తారోకోని విరమించుకున్నారు. ఈ విషయం మండల వ్యవసాయ అధికారి శ్రీకాంత్ దృష్టికి వెళ్లగా ఆయన నిర్వాహకులకు ముందు ఆధార్ కార్డు జిరాక్స్ ఫోన్ నెంబర్ నమోదు చేసుకొని యూరియా పంపిణీ చేయాలని ఆదేశించారు. దీంతో రైతులకు యూరియాను సరఫరా చేశారు. 25 మెట్రిక్ టన్నుల యూరియా వచ్చిందని రైతులకు అందుబాటులో యూరియా ఉందని రేపు మరో 10 మెట్రిక్ టన్నుల యూరియా వస్తుందని ఆయన పేర్కొన్నారు.



ప్రతినిధి ఘట్కేసర్ ఆగస్టు, 25 (జనంసాక్షి): మేడ్చల్ జిల్లా బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో " స్వాగత్ బార్ ఎదురుగా పామ్ లీఫ్ " హోటల్ ప్రారంభోత్సవంలో పాల్గొన్న మున్సిపల్ కార్పొరేషన్ 5వ డివిజన్ మాజీ కార్పొరేటర్ సింగిరెడ్డి పద్మారెడ్డి. ముఖ్యఅతిధిగా పాల్గొని ప్రారంభించిన మేడ్చల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ తోటకూర వజ్రేష్ యాదవ్. ఈ ప్రారంభోత్సవంలో పాల్గొన్న రాష్ట్ర నాయకులు నక్క ప్రభాకర్ గౌడ్, మాజీ మేయర్ అజయ్ యాదవ్ ,మేడ్చల్ నియోజకవర్గం బి- బ్లాక్ ప్రధాన కార్యదర్శి కొత్త కిషోర్ గౌడ్, మాజీ కార్పొరేటర్లు, మాజీ ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

### పదేండ్లలో రైతులు చూడని యూరియా

# కొరత ఇప్పుడెందుకు వస్తుంది : డాక్టర్ మెతుకు ఆనంద్



మోమిన్ పేట ఆగస్టు 25 (జనంసాక్షి): పదేళ్ల బి ఆర్ఎస్ ప్రభుత్వంలో ఏర్పడని యూరియా కొరత ఇప్పుడు ఎందుకు ఏర్పడిందని వికారాబాద్ మాజీ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్ ప్రభుత్వాన్ని ప్రశ్నించారు సోమవారం మోమిన్ పేట మండల కేంద్రం పిఏసి ఎస్ వద్ద యూరియా కోసం క్యూ లైన్లలో ఇబ్బంది పడుతున్న రైతులను వికారాబాద్ నియోజకవర్గం నాయకులతో కలిసి పరామర్శించిన వికారాబాద్ జిల్లా బిఆర్ఎస్ అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్ మండల కేంద్రంలోని డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్‌రి విగ్రహానికి పూలమాల వేసి రాష్ట్రంలో నెలకొన్న యూరియా కొరతను తీర్చేలా ప్రభుత్వానికి మేలుకొలుపు అయ్యేలా చూడాలని కోరుతూ వినతి పత్రం ఇచ్చి నిరసన వ్యక్తం చేశారు. అనంతరం ఆయన కింది విధంగా స్పందించారు. ముఖ్యమంత్రి కెసిఆర్ పాలనలో ప్రతీ సీజన్‌లో అధికారులతో సమీక్షలు చేస్తూ విత్తనాలు, ఎరువులు, కరెంట్ మరియు ధాన్యం కొనుగోళ్లలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూసారు. 10 ఏళ్ళ కెసిఆర్ పాలనలో ఏనాడు లేని యూరియా కొరత ఇప్పుడు ఎట్లా వచ్చింది రైతులు తమ పొలం పనులను సైతం పక్కనపెట్టి యూరియా కోసం రోడ్ ఎక్కుతున్నా ఈ ప్రభుత్వం పట్టించుకోవడం లేదుయూరియా లేక రైతులు ఇబ్బందులు పడుతుంటే, యూరియా కొరత లేదని అధికారులు తప్పుడు ప్రకటనలు చేస్తూ రైతులను గందరగోళానికి గురి చేస్తున్నారు. యూరియా కొరతే లేకుంటే పీఏసీఎస్‌ల వద్ద చెప్పుల లైన్ లు ఎందుకు. రైతులు యూరియా కోసం పడుతున్న కష్టాలను దృష్టిలో ఉంచుకొని ఇప్పటికైనా ఈ ప్రభుత్వం వెంటనే ఎరువుల కొరత తీర్చేలా చర్యలు తీసుకోవాలి. ఈ కార్యక్రమంలో పిఏసిఎస్ చైర్మన్ బంద విష్ణువర్ధన్ రెడ్డి మర్పల్లి మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ పటాస్ శ్రీకాంత్ గౌడ్ శనీశ్వర ఆలయ కమిటీ మాజీ చైర్మన్ మైపాల్ రెడ్డి ఎల్లారెడ్డి మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు డి వెంకట్ బిఆర్ఎస్ పార్టీ



నాయకులు శ్రీకాంత్ రెడ్డి దళిత రత్న అవార్డు గ్రహీత బిచ్చయ్య సాయిలు ప్రతాప్ రెడ్డి వివిధ గ్రామాల మాజీ సర్పంచులు మాజీ ఎంపిటిసిలు పిఏసిఎస్ డైరెక్టర్లు పిఏసిఎస్ సీఈఓ శేఖర్ బాలయ్య తదితరులు పాల్గొన్నారు.

# రేషన్ కార్డుల జారీ తో పేదల ముఖాలపై చిరునవ్వులు

- మర్పల్లి మండలంపై ప్రత్యేక శ్రద్ధ చూపుతున్న స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్
- బిల్కల్‌లో లబ్ధిదారులకు రేషన్ కార్డ్, ఇందిరమ్మ మంజూరు పత్రాల పంపిణీలో
- కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర సీనియర్ నాయకుడు శ్రీ గూడెం రాములు యాదవ్ వెల్లడి



మర్పల్లి ఆగస్టు 25 (జనంసాక్షి): తెలంగాణలో రాష్ట్రంలో ఇందిరమ్మ రాజ్యం కొనసాగుతుందని గడ్డం ప్రసాద్ కుమార్ యొక్క ప్రత్యేక శ్రద్ధతో మండలం అభివృద్ధి వైపు పరుగులు పెడుతుందని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర సీనియర్ నాయకుడు గూడెం రాములు యాదవ్ పేర్కొన్నారు. సోమవారం ఆయన మండలంలోని బిల్కల్ గ్రామంలో రేషన్ కార్డ్,ఇందిరమ్మ లబ్ధిదారులకు మంజూరు పత్రాలను,అందజేశారు , అనంతరం ఇళ్ల నిర్మాణ పనుల కు శంకుస్థాపనకు చేశారు. అనంతరం మాట్లాడుతూ...కాంగ్రెస్ హయాంలోని పేదలకు న్యాయం జరుగుతుందని చెప్పారు. గత పదేళ్ళ అధికారంలో ఉన్న బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రజలకు ఏమి చేయలేదని కనీసం ఒక్క పేదవాడికి రేషన్ కార్డ్ ఇవ్వలేని స్థితిలో ప్రజలను మభ్యపెట్టిందన్నారు.కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత క్షేత్రస్థాయిలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా పాలన కొనసాగిస్తుందని చెప్పారు. అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలను అందజేస్తూ ఇందిరమ్మ ఇల్లు, రేషన్ కార్డు, గ్యాస్ సబ్సిడీ, ఉచిత విద్యుత్ ,ఉచిత బస్సు రవాణా అమలు చేస్తూ పేదల అభివృద్ధికి నిరంతరం కాంగ్రెస్ ప్రభుత్వం పాటుపడుతుందన్నారు.నిరుపేదలైన వారిని గుర్తించి వారికి ఇందిరమ్మ ఇళ్లను అందజేయడం జరుగుతుందని చెప్పారు. రైతులకు వేలకోట్ల రుణమాఫీ చేసి వాళ్లను అప్పుల బాధ నుండి విముక్తి కలిగించిందన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు తుమ్మల సురేష్ యాదవ్, బీ బ్లాక్ అధ్యక్షుడు కృష్ణారెడ్డి, కల్కిడ రాచన్న, రాచాన్న,ప్రభాకర్, ప్రమోద్, కృష్ణ,రఫీ, మోరంగపల్లి సురేష్, సుగ్రీవ, పాండు, అబ్రహాం, తదితరులు పాల్గొన్నారు.

## ర్యాగింగ్‌కు పాల్పడటం చట్టరీత్యా నేరం

- ర్యాగింగ్ వ్యతిరేక అవగాహనా కార్యక్రమం
- ములుగు డీఎస్పీ ఎన్ రవీందర్

ములుగు ప్రతినిధి, ఆగస్టు 25(జనంసాక్షి): జిల్లా కేంద్రంలోని మెడికల్ కాలేజ్ విద్యార్థులకు నర్సింగ్ కాలేజ్ విద్యార్థులతో ర్యాగింగ్ వ్యతిరేక అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఇట్టి ర్యాగింగ్ వ్యతిరేక అవగాహన కార్యక్రమంలో ములుగు డిఎస్పీ ఎన్ రవీందర్ ముఖ్య అతిథి గా హాజరై మాట్లాడుతూ, ర్యాగింగ్ చేయడం చట్ట ప్రకారం నేరమని, రాగింగ్ అనే భూతాన్ని క్యాంపస్ లోకి రాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని అదేవిధంగా సీనియర్ విద్యార్థులు కొత్తగా వచ్చే జూనియర్ విద్యార్థుల పట్ల సోదర భావంతో కలిగి ఉండి వారితో స్నేహం బంధాన్ని ఏర్పరచుకోవాలని చెప్పడం జరిగింది. అదేవిధంగా ఎవరైనా తోటి విద్యార్థుల పట్ల ర్యాగింగ్ చేసినట్లయితే విద్యా సంస్థ స్థాయిలో క్రమశిక్షణ చర్యల్లో భాగంగా సస్పెండ్ చేయడం గాని, కాలేజ్ నుండి బహిష్కరించడం/ వారి యొక్క డిగ్రీ క్యాన్సిల్ చేయడం గాని జరుగుతుంది. అంతకన్నా తీవ్రమైనది గా భావించినట్లయితే చట్టపరమైన చర్యలు కూడా తీసుకోబడతాయని, ఇటీవల రాష్ట్రంలో జరిగిన సంఘటనలు ఉదాహరణగా విద్యార్థులకు తెలియజేయడం జరిగింది. అదేవిధంగా ఎవరైనా ర్యాగింగ్ చేసినట్లయితే అత్యవసర సమయంలో డయల్ 100 సదుపాయాలు కూడా వినియోగించుకోవాలని, అదేవిధంగా ములుగు ఎస్ హెచ్ ఓ ములుగు సిఐ, ఎస్డిపిఓ, ములుగు నెంబర్లు గల యాంటీ ర్యాగింగ్ పోస్టర్లను కూడా ఆవిష్కరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ములుగు డీఎస్పీ, ములుగు ఎస్సై సిహెచ్ వెంకటేశ్వర్ రావు, మరియు మెడికల్ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ స్వర్ణ కుమారి, మెడికల్ కళాశాల అధ్యాపక బృందం తదితరులు పాల్గొన్నారు.

## చిన్నారుల్లో ఉన్న ప్రతిభను గుర్తించి ప్రోత్సహించాలి

భూపాలపల్లి, ఆగస్టు 25 (జనంసాక్షి): చిన్నారుల్లో దాగి ఉన్న ప్రతిభను గుర్తించి, ప్రోత్సాహించగలిగితే వారు అద్భుత ఫలితాలు సాధిస్తారంటారు నిపుణులు అలాంటి ప్రతిభనే ప్రదర్శిస్తూ ఔరా అనిపిస్తుంది ఓ చిన్నారిని దేశంలోని 29 రాష్ట్రాల పేర్లు మరియు వాటి రాజధానుల పేర్లను సైతం అలవోకగా చెప్పేస్తూ ఎంతో అబ్బురపరుస్తుంది.. భూపాలపల్లి మున్సిపాలిటీ పరిధిలోని రాం నగర్ కాలనీకి చెందిన చేని మౌనిక- శ్రీనివాస్ దంపతుల ప్రథమ పుత్రిక చేని శ్రీనిక జిల్లా కేంద్రంలోని ఆక్స్ఫర్డ్ క్రియేటివిటీ పాఠశాలలో యూకేజీ విద్యనభ్యసిస్తోంది. తల్లిదండ్రులతో పాటు ఉపాధ్యా యులు అందిస్తున్న ప్రోత్సాహంతో తన మేధోశక్తికి పదును పెడుతో ంది.కేవలం 37 సెకండ్లలో మాత్రమే దేశంలోని 29 రాష్ట్రాల పేర్లు వాటి రాజధానుల పేర్లు తికమక అడిగిన సైతం ఇట్టే చెప్పే స్తూ ఆకట్టుకుంటుంది. పాఠశాలలో సైతం వివిధ రకాల కార్యక్ర మాల్లో చురుగ్గా పాల్గొంటూ ఉపాధ్యాయుల నుంచి ప్రశంసలు అందుకుంటుంది. ఇదివరకు క్యాబినెట్ మినిస్టర్ల పేరు, వారి శాఖ చెప్పి గోల్డ్ మెడల్ తన సొంతం చేసుకుంది. ప్రస్తుతం ఆమె ప్రదర్శిస్తున్న తెలివితేటలకు ప్రశంసలు వెలువెత్తుతున్నాయి.